ఈనాడు
కామారెడ్డి
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

సంకల్పంతో ఏదైనా సాధించవచ్చు


రుద్రూర్, న్యూస్‌టుడే: సంకల్పం ఉంటే అనుకున్నది సాధించవచ్చని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో వరి, చెరకు పరిశోధన కేంద్రంలో రూ.16.50 కోట్లతో నిర్మించిన ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాల నూతన భవనాన్ని బుధవారం ప్రారంభించారు. కళాశాలలో వసతులను పరిశీలించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంకల్ప సిద్ధి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ బీబీ పాటిల్, జిల్లా పాలనాధికారి రవీందర్‌రెడ్డి, బోధన్ ఉప పాలనాధికారిణి సిక్తా పట్నాయక్, వైస్ ఛాన్సలర్ డా.ప్రవీణ్‌రావు, జడ్పీ ఛైర్మన్ దఫేదార్ రాజు, ఎంపీపీ సింగిబాయి, సర్పంచి రామాగౌడ్, ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాస్, కేవీకే సమన్వయ కర్త పద్మవేణి, జడ్పీటీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పట్టెపు రాములు తదితరులు పాల్గొన్నారు.



రుద్రూర్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

- ఆరో తరగతి బాలిక ఆత్మహత్య
- తెలిసీ తెలియని వయస్సులో పిల్లలపై భారం

బాలలు బాధలు



నేను ఎందుకు చనిపోతున్నాను అంటే? "హోంవర్కు చేయలేదు.. రేపటి వరకు పూర్తి చేయకుంటే ఉపాధ్యాయుడు ప్రిన్సిపల్ వద్దకు తీసుకెళ్తా అన్నాడు.. అందుకే చనిపోతున్నాను" అంటూ.. నిజాంసాగర్ మండలానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కలకలం రేపింది. పదకొండేళ్ల వయస్సులో ఆత్మహత్య చేసుకోవడం అందరినీ కదిలించింది. చదువు ఒత్తిడి తట్టుకోలేక ఇంటి నుంచి పారిపోవడం.. బలవన్మరణాలకు పాల్పడం వంటి ఘటనలు ఇటీవల తరచూ జరుగుతున్నాయి. ఎందుకీ పరిస్థితి వచ్చిందనే అంశంపై 'ఈనాడు' పరిశీలన చేయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ

పిల్లలు మంచిస్థానంలో ఉండాలని తల్లిదండ్రులు కలలు కంటారు. ఇందుకోసం అన్నీ చేస్తుంటారు. కానీ పిల్లల ఆశయం, లక్ష్యం ఏమిటనే విషయంపై దృష్టి పెట్టట్లేదు. తమకు నచ్చిన బడిలోనే పిల్లల్ని చేర్చుతున్నారు. ఇష్టం లేకపోయినా వసతిగృహాల్లో ఉంచుతున్నారు. చివరకు వారికి ఇష్టమైన రంగం వైపు కాకుండా మరో చదువుల్ని చదివిస్తున్నారు. దీని ప్రభావం ప్రాథమికవిద్య నుంచి ఎంతో స్పష్టంగా కనిపిస్తోంది. ఇదంతా పిల్లల బాగోగుల కోసమే చేస్తున్నామని తల్లిదండ్రులు భావిస్తే.. పిల్లలు మాత్రం తమకు ఇష్టంలేని 'చదువు'లతో మానసికంగా కుంగిపోతున్నారు. మరోవైపు బడిలో ఉపాధ్యాయులు తలకు మించిన భారంగా హోంవర్క్‌లు ఇస్తుండటం వారిని నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఈ భారాలన్నీ తట్టుకోలేక బలవన్మరణాలు, ఇంటి నుంచి పారిపోవటం వంటివి చేస్తున్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు బోలెడు ఉన్నాయి.

ఉదయం వెళ్లి... సాయంత్రం వచ్చి...

ఉదయం ఇంటి నుంచి బడికి వెళ్లిన విద్యార్థులు తిరిగి సాయంత్రం చేరుకుంటారు. ఇంటికి చేరుకోగానే మళ్లీ ట్యూషన్లకు (మిగతా 2లో)

అక్కడ ట్యూషన్లు ఉండవు

- డా.దశరథ్ ధోమాల్, విద్యావేత్త

నర్సరీ, ప్రాథమికవిద్యపై యూకేలో నేను అధ్యయన యాత్ర నిర్వహించాను. ఆ సమయంలో అక్కడ ఆశ్చర్యకర విషయాలు వెలుగుచూశాయి. సమ్మర్ ఫీల్డ్ అనే ఓ పాఠశాలలో పరిశీలన చేయగా.. చిన్నప్పటి నుంచి మానవ సంబంధాల గురించి నేర్పిస్తారు. చదవటానికి కేవలం 30 శాతం సమయాన్ని మాత్రమే కేటాయిస్తారు. మిగతా సమయం మొత్తం నిత్య జీవిత సంఘటనలు, సమాజంలో మన కర్తవ్యంపై నేర్పిస్తారు. పిల్లలకు ప్రత్యేక గ్రంథాలయం ఉంటుంది. అందులో తమకు నచ్చిన పుస్తకాలు ఎంచుకొని చదువుకోవచ్చు. డ్రాయింగ్, వ్యాయామం తప్పనిసరిగా చేయిస్తారు. హోంవర్క్ ఇవ్వటం అస్సలు ఉండదు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల ఎంతో ప్రేమగా ఉంటారు. దండించటం, బెదిరించటం చేస్తే నేరం. ఇలాంటి వాటికి కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయి.

నిరీక్షణకు పరీక్ష



రాష్ట్రంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల తర్వాత తెలంగాణ విశ్వవిద్యాలయం మూడో స్థానంలో ఉంది. స్వరాష్ట్రంలో న్యాక్ 'బీ' గ్రేడు సాధించి తెవివి చరిత్రకెక్కింది. విశ్వవిద్యాలయానికి పరీక్షల నియంత్రణ విభాగం ఆయువు పట్టు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కానీ తెవివిలో పరీక్షల విభాగం పనితీరు గాడి తప్పిందనే విమర్శలను ఎదుర్కొంటోంది. పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఫలితంగా డిగ్రీ, పీజీ విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

తెవివిలో అస్తవ్యస్తంగా పరీక్షల విభాగం

న్యూస్‌టుడే, తెవివి క్యాంపస్ (డిచ్‌పల్లి)

తెవివి పరీక్షల విభాగం అకడమిక్ క్యాలెండర్‌ను ఏమాత్రం పాటించడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. సమయానికి పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడించడం లేదని (మిగతా 2లో)

డిగ్రీ, పీజీ విద్యార్థుల ఎదురుచూపులు

మూడు నెలలు గడిచినా..

తెలంగాణ విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేషన్(పీజీ) 2, 4, 6, 8, 10 సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు గత మే 10 నుంచి 29 వరకు నిర్వహించారు. పరీక్షలు ముగిసి మూడు నెలలు గడిచాయి. ఫలితాలు మాత్రం ఇప్పటికీ వెల్లడించకపోవడం గమనార్హం. ఫలితాల కోసం విద్యార్థులు కంట్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. సకాలంలో ఫలితాలు వస్తే పీజీ పూర్తయిన విద్యార్థులు ఇతర కోర్సుల్లో చేరేందుకు, పై చదువులకు వెళ్లేందుకు ఆస్కారం ఉండేది. ఫలితాలు రాకపోవడంతో విద్యార్థులు అనేక అవకాశాలు కోల్పోతున్నారు.

విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్, భిక్నూర్ దక్షిణ ప్రాంగణంలో కలిపి 24 కోర్సులు ఉన్నాయి. పీజీ ఫలితాలకు మెస్ బకాయిలకు 'లంకె' పెడుతున్నారని వర్సిటీ విద్యార్థులు అంటున్నారు. వర్సిటీ పరిధిలోని విద్యార్థుల కంటే అనుబంధ కళాశాలల విద్యార్థులు వేలాది మంది ఉన్నారు. వర్సిటీకి సంబంధించిన మెస్ బకాయిలను ముడి పెట్టడంతో ఫలితాల వెల్లడిలో జాప్యం జరుగుతోందని, తద్వారా అనుబంధ కళాశాలల విద్యార్థులు నష్టపోవల్సి వస్తోందని ఆయా కళాశాలల ప్రతినిధులు వాపోతున్నారు.



రోజుకో ధర.. వినియోగదారుడికి దడ..
వివరాలు.. 3లో...



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!
వివరాలు.. 14లో...



పింఛన్ పోరాటం

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు నిజామాబాద్‌లో బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తరలొచ్చారు. అనంతరం కలెక్టరేట్ వద్ద సమావేశం నిర్వహించారు.

అవినీతి మరక

వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, మహిళల ఆత్మగౌరవం కాపాడడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాలకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదు. అంతేకాదు లక్ష్యసాధన పేరిట లక్షణంగా నిధులు కాజేస్తున్నా? ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన చేయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.


నిర్మించిన వారికి బిల్లులు లేవు

నిర్మాణం చేపట్టని వారికి మంజూరు

కామారెడ్డి, న్యూస్‌టుడే, మాచారెడ్డి

పల్లెలు, పట్టణాలను బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్ది పరిశుభ్రంగా ఉంచేందుకు మరుగుదొడ్లు నిర్మించుకొనే స్తోమత లేని నిరుపేదలు ఒక్కో కుటుంబానికి రూ.12 వేల చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తున్నాయి. అయితే వీటిని వినియోగించడంలో అధికారులు విఫలమవుతున్నారు. చేతి నిండా నిధులున్నా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నా అధికారుల తీరులో మార్పు రావడం (మిగతా 7లో)

రామారెడ్డి మండలం రెడ్డిపేటకు చెందిన ధన్‌సింగ్ (జాబ్‌కార్డు నెంబరు 29232160200 2011027)కు సంబంధించి ఎలాంటి సమాచారం లేకుండా ఎటువంటి నిర్మాణం లేకుండానే ఆయన పేరిట రూ.4043 నిధులను కాజేశారు. 'నాకు తెలియకుండానే నిధులు కాజేశారు.. వారిపై చర్యలు తీసుకోవాలని' లబ్ధిదారుడు ధన్‌సింగ్ 'ఈనాడు'తో వాపోయారు.



ఈనాడు ఈటీవీ పరిశీలన

మొత్తం కుటుంబాలు	మంజూరైన మరుగుదొడ్లు	పూర్తి అయినవి	నిర్మాణంలో ఉన్నవి	ప్రారంభం కానివి	పరిశీలనలో ఉన్నవి
1,61,244	1,18,617	80,391	36,226	2వేలు	28,612

బాలలు.. బాధలు



లండన్‌లోని సమ్మర్‌ఫీల్డ్ పాఠశాల దృశ్యమిది. ఇక్కడ మంచి స్వేచ్ఛా వాతావరణంలో పిల్లలకు విద్యతో పాటు వ్యాయామం ఇతర కార్యక్రమాలను నేర్పిస్తుంటారు. ప్రత్యేకంగా జిమ్, గ్రంథాలయం కూడా ఉంది

(మొదటి పేజీ తరువాయి) పంపుతున్నారు. అక్కడ సుమారు గంట నుంచి రెండు గంటల పాటు చదవటం, రాయటం చేయాల్సి ఉంటుంది.

ఖాళీ సమయం ఏది ?

తల్లిదండ్రులు పిల్లల్ని ఉదయం ఆరు గంటలకు నిద్ర లేపుతున్నారు. 8 గంటలకు బడికి పంపుతున్నారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వచ్చిన తర్వాత కేవలం గంట విరామం ఇచ్చి తిరిగి 6 గంటలకు ట్యూషన్‌కు పంపిస్తున్నారు. అక్కడి నుంచి రాత్రి 8 గంటలకు రాగానే భోజనం చేసి 9 గంటలకు నిద్రిస్తున్నారు. ఇంకొన్ని పాఠశాలల్లో అయితే ఉదయం 7.30 గంటల నుంచి రాత్రి 6.30 గంటల వరకు తరగతుల పేర విద్యార్థులకు విరామం లేకుండా విద్యాబోధన చేస్తుండటం గమనార్హం. అంటే ఇంట్లో నుంచి ఉదయం 7 గంటలకు వెళితే రాత్రి 7.30 గంటలకు ఇంటికి చేరుకుంటున్నారు. ఆ తర్వాత హోంవర్క్ అని, ట్యూషన్లు అని.. ఇలా వీరి నిత్య జీవనం కొనసాగుతోంది. ప్రత్యేకించి పిల్లలకు వేరే ప్రపంచం అంటూ ఏమీ ఉండట్లేదు. ఉదయం నుంచి రాత్రి వరకు చదువులకు పరిమితం అవుతున్నారు. ఖాళీ సమయం దొరక్క చదువులు అంటేనే భారంగా భావిస్తున్నారు. దీంతో మానవ సంబంధాలు కూడా దూరం అవుతున్నాయి.

మానసికంగా..

ఎప్పుడూ పుస్తకాల పురుగులుగా ఉండటంతో పిల్లలు చిన్నప్పటి నుంచే మానసిక రోగులుగా మారుతున్నారు. ఎక్కువ మందిలో ఒంటరితనం సమస్య ఏర్పడుతోంది. తమ సమస్యలు ఇతరులకు చెప్పకపోవటం, చిన్న సమస్యకు పెద్దగా ఆలోచించి ఆందోళన చెందటం ఎక్కువగా జరుగుతోంది. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు మందలిస్తే ఆత్మహత్యలకు కూడా వెనుకాడట్లేదు.

స్థాయికి మించిన చదువులు : పిల్లలు ఎదుగుతున్న కొద్దీ వారి మేధోసంపత్తి పెరుగుతుంది. వయస్సు ఆధారంగా వారిపై భారం మోపాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం పిల్లలకు ఐదేళ్లలోనే పదోతరగతి స్థాయిలో విద్యాబోధన చేస్తున్నారు. పలు ప్రైవేటు బడుల్లో పిల్లలను చదువుతో రుద్దేస్తున్నారు. పాఠశాలల్లో పోటీ ఎక్కువగా ఉండటంతో పిల్లల మొత్తందృష్టిని చదువులపై మళ్లేలా చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఐఐటీ సిలబస్ పేరుతో ఎనిమిదోతరగతి విద్యార్థులకు ఇంటర్ సిలబస్ అందిస్తుండటం గమనార్హం. ఇది పిల్లల తలకు మించిన భారం అవుతోంది.

విద్యాహక్కు చట్టం ఏం చెబుతోందంటే..: విద్యాహక్కు చట్టం ప్రకారం.. బడిఈడు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలి. అయితే పిల్లల ఇష్టాఇష్టాల ఆధారంగా వారికి మక్కువ ఉన్న కోర్సుల్లో ప్రోత్సహించాలి. వారిని బలవంతం చేసి, బెదిరింపులకు గురిచేసి విద్యాబోధన చేయరాదు. మార్కులు తక్కువ వచ్చాయని మందలించటం సరి కాదు. ఇతర పిల్లలతో పోటీ పెట్టి చదివించకూడదు. ప్రత్యేకించి విషయ పరిజ్ఞానం పెంపొందించేలా చూడాలి. చదవటం, రాయటం వంటి విషయాలతో పాటు నిత్య జీవితంలో వారికి ఎదురయ్యే సంఘటనలపై వారికి అర్థమయ్యే రీతిలో బోధించాల్సి ఉంటుంది.

మధ్యలోనే మానేస్తున్నారు : తమకు ఇష్టంలేని చదువులు చదివిస్తుండటం, వసతిగృహాల్లో ఉంచడం.. తదితర కారణాలతో పిల్లలు ఎవరికీ చెప్పకుండా వెళ్తున్నారు. ఇలాంటి కేసులు ఉభయ జిల్లాల్లో చాలానే ఉన్నాయి. గడిచిన నెలరోజుల్లో దాదాపు 5 కేసులు నమోదయ్యాయి. తమకు ఇష్టంలేని చదువులు చదివిస్తున్నారని కొందరు, ఇష్టం లేకున్నా వసతిగృహాల్లో ఉంచి చదివిస్తున్నారని మరికొందరు పారిపోతున్నారు. ఇటీవల కమిషనరేట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టగా దాదాపు 20కి పైగా కేసులు వెలుగుచూశాయి. ఇలాంటి పిల్లలందరినీ తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రభుత్వ బడుల్లో పర్వాలేదు : ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం పరిస్థితులు పర్వాలేదు. ప్రైవేటు బడుల్లో మాత్రం విద్యార్థులపై ఒత్తిడి ఎక్కువగానే ఉంటోంది. పాఠశాలల మధ్య ఉన్న పోటీని పిల్లలపై రుద్దుతున్నారు. మార్కులు ఎక్కువ రావాలన్న ఆశతో గంటల తరబడి ఒకేచోట కూర్చోబెట్టి చదివిస్తున్నారు. వసతిగృహాల్లో ఉండే విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది.

ఇవే అనర్థాలు

ఎక్కువ సేపు అదేరీతిగా చదువుతుండటంతో చిన్నతనంలోనే దృష్టి లోపం ఏర్పడుతోంది. ➺ ప్రధానంగా ఆటలకు దూరం అవుతుండటంతో శారీరకంగా ఎదగట్లేదు. ➺ మానసికంగా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ➺ సమాజంలో మంచి, చెడు తెలియట్లేదు. ➺ వసతిగృహాల్లో ఉండి చదివే వాళ్లు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. ➺ సమస్యను పరిష్కరించుకోవటంలో విఫలమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ➺ ఎక్కువ సేపు అదేరీతిగా చదివే వారిలో మెడ, కీళ్లు ఇతర ఎముకల సమస్యలు ఎదురవుతున్నాయి.

విషయ పరిజ్ఞానం మాత్రమే నేర్పుతున్నారు


ప్రస్తుతం పిల్లలకు కేవలం విషయ పరిజ్ఞానం మాత్రమే నేర్పిస్తున్నారు. ఎలా నేర్చుకోవాలనే విధానం చెప్పట్లేదు. దీంతో పిల్లలు బట్టి చదువులకు అలవాటు పడుతున్నారు. మార్కుల్లో పోటీ ఉండటంతో కేవలం వీటిపైనే దృష్టి పెడుతున్నారు. నిజానికి పూర్వ ప్రాథమిక విద్య అనేది ఉండకూడదు. కానీ నర్సరీ నుంచి పిల్లలపై చదువుల భారాన్ని మోపుతున్నారు. ఒకటోతరగతి నుంచి హోంవర్క్ ఇస్తున్నారు. ఆ తర్వాత తల్లిదండ్రులు ట్యూషన్‌కు పంపుతున్నారు. ఇది చాలా తప్పు. పిల్లలకు నిజ జీవితంలో ఎదురయ్యే సంఘటనలపై వివరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు రోడ్డు దాటాల్సి వస్తే.. ఎప్పుడు దాటాలి? ఎలా దాటాలి? దీనికి నిబంధనలు ఏంటీ? అనే విషయాలపై వివరించటం తప్పనిసరి. ఇలాంటి బోధన ప్రస్తుతం విదేశాల్లో మాత్రమే అమల్లో ఉంది. ఇక్కడ మార్కులు తక్కువ వచ్చాయని, హోంవర్క్ చేయలేదని ఉపాధ్యాయులు దండిస్తుండటంతో విద్యార్థులు చిన్న వయస్సులోనే మానసిక వేదనకు లోనవుతున్నారు. నేను పీహెచ్‌డీ చేసిన సమయంలో ఈ ఆంశంపై కొన్ని ప్రాజెక్టులు చేయగా.. కేవలం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తీరువల్లే పిల్లలు మనోవేదనకు గురవుతున్నట్లు తేలింది.

- డా.వేదప్రకాష్, సైకాలజిస్టు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్

విద్యావిధానాల్లో మన దేశానికి, విదేశాలకు ఉన్న తేడా ఇది

మన దేశంలో..	విదేశాల్లో..
■ పూర్తి సమయం చదువులకే కేటాయిస్తారు.	ఎక్కువ సమయం క్రీడలు, వ్యాయామం, ఇతర కార్యక్రమాలకు కేటాయిస్తారు.
■ ట్యూషన్లు, హోంవర్క్‌లు ఉంటాయి.	అలాంటివేమీ ఉండవు.
■ బడిలో పూర్తి స్వేచ్ఛ ఉండదు.	పూర్తి స్వేచ్ఛతో పిల్లలు విద్యను నేర్చుకుంటారు.
■ మందలించటం, కొట్టడం సహజం.	మందలించటం, కొట్టడం నేరం.
■ ఉదయం నుంచి సాయంత్రం వరకు బడి సమయం.	ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నడుస్తాయి.
■ పుస్తకాల్లో ఉన్న విషయాలనే నేర్పిస్తారు.	నిత్య జీవితంలోని సమస్యలను ఎదుర్కొనే విధానాన్ని నేర్పిస్తారు.

ఉభయ జిల్లాల్లో విద్యార్థులు



నిరీక్షణకు పరీక్ష

(మొదటి పేజీ తరువాయి) విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. పరీక్షలు పూర్తయి రెండు, మూడు నెలలు గడుస్తున్నా ఫలితాలు మాత్రం వెల్లడించటం లేదు. ఫలితాలు ఇవ్వాలని ఇటీవల పలు విద్యార్థి సంఘాలు అధికారులకు వినతులు ఇచ్చినా చలనం లేదు. దీంతో ఇతర కోర్సులు, ఉద్యోగాల వేట పట్టే విద్యార్థుల భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వర్సిటీ అధికారులు నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్నారని పలు కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

డిగ్రీ సప్లమెంటరీ ఫలితాల్లోనూ..

విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ద్వితీయ, తృతీయ ఏడాది అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు గత జులై 4 నుంచి 27 వరకు నిర్వహించారు. అంటే పరీక్షలు జరిగి 34 రోజులు అవుతోంది. అలాగే డిగ్రీ మొదటి ఏడాది తొలి సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలు జులై 14 నుంచి ఆగస్టు 1 వరకు జరిపారు. డిగ్రీ తొలి సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలతో పాటు ద్వితీయ, తృతీయ సప్లమెంటరీ ఫలితాలు ఇప్పటికీ వెల్లడించలేదు. అయితే వీటి మూల్యాంకనం ఇంకా కొనసాగుతుండటం విడ్డూరం. ఇకపోతే మార్చిలో నిర్వహించిన డిగ్రీ వార్షిక పరీక్షలు చాలా ఆలస్యంగా నిర్వహించారు. వీటి ఫలితాలు వెల్లడించిన వారం, పది రోజుల్లో సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే సకాలంలో పరీక్షలు నిర్వహించ లేదు. ఫలితాలూ విడుదల చేయలేదు.

ఎందుకిత జాప్యం..?

వర్సిటీ స్థాయిలో ప్రతి కార్యక్రమానికి ఒక కాల వ్యవధిని యూజీసీ రూపొందిస్తుంది. పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి.. తదితరాలకు స్పష్టమైన క్యాలెండర్ ఉండాలనే నిబంధన ఉంది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి విషయంలో స్పష్టమైన ఆదేశాలు వర్సిటీలకు యూజీసీ ఇచ్చింది. దీనికి అత్యవసర పరిస్థితులు మినహా.. మిగతా సందర్భాల్లో తప్పకుండా పరీక్షల ఫలితాలను 30 నుంచి 45 రోజుల్లోపు ఇవ్వాల్సిందేనని యూజీసీ నిబంధన ఉంది. కానీ తెవివి ఇలాంటి నిబంధనలను పట్టించుకోవట్లేదని విద్యార్థుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

చేజారిన అవకాశాలు

డిగ్రీ, పీజీ పరీక్షల ఫలితాలు సకాలంలో వెల్లడించకపోవడంతో వేలాది మంది అనేక రకాల అవకాశాలు కోల్పోయారు. డిగ్రీ తృతీయ ఏడాది సప్లమెంటరీ ఫలితాలు సకాలంలో ఇచ్చి ఉంటే వారు పీజీ-సెట్, ఐ-సెట్, లా-సెట్‌తో పాటు ఎడ్‌సెట్(బీఈడీ)లకు అర్హత సాధించే వారు. వీటికి సంబంధించిన కౌన్సెలింగ్ కూడా పూర్తయి అడ్మిషన్ల ప్రక్రియ నడుస్తోంది. అయితే పైన పేర్కొన ప్రవేశ పరీక్షలు రాసిన డిగ్రీ తృతీయ ఏడాది సప్లమెంటరీ విద్యార్థులకు ఫలితాలు తెలియక ఉన్నత చదువులకు దూరమయ్యారు. అలాగే పీజీ ఫలితాలు వెల్లడించి ఉంటే ఇతర కోర్సుల్లో చేరేందుకు కానీ, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో ఉద్యోగాల్లో చేరేందుకు కానీ అవకాశం ఉండేది. తమ అవకాశాలు, పై చదువులకు దూరం కావడానికి వర్సిటీ అధికారుల నిర్లక్ష్యమేనని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఫలితాల కోసం విద్యార్థులు నిత్యం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ని చూస్తున్నారు. కొందరు వర్సిటీ అధికారులకు ఫోన్ చేస్తున్నారు. ఫలితాలు ఎప్పుడు వస్తాయనే స్పష్టత కొరవడిందని విద్యార్థులు వాపోతున్నారు.

మూల్యాంకన రుసుం ఇవ్వలే.!

డిగ్రీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను దిద్దిన(మూల్యాంకనం) రుసుం ఇవ్వలేదని సంబంధిత అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూల్యాంకనం చేసి నెలన్నర గడుస్తోందని చెబుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం మూల్యాంకనం చేసిన చివరి రోజునే చెక్కు, నగదు రూపంలో రుసుం ఇస్తారని అధ్యాపకులు అంటున్నారు. కానీ తెవివిలో చెక్కులు ఇచ్చినా అవి తమకున్న బ్యాంకు ఖాతాల్లో కాకుండా వర్సిటీకి సంబంధించిన ఎస్‌బీఐ బ్యాంకుకు ఇస్తుంటారని వాపోతున్నారు. డిగ్రీ, పీజీ మూల్యాంకనం చేసిన దాదాపు 150 మంది అధ్యాపకులకు సుమారు రూ. 40 లక్షలకు పైగా బకాయిలు ఉన్నట్లు వర్సిటీకి చెందిన ఓ అధికారి చెప్పారు. ఒక్కో అధ్యాపకునికి మూల్యాంకన రుసుం రూ. 10-15 వేల వరకు రావల్సి ఉంది.

కార్యాచరణ నడుస్తోంది

పీజీ సెమిస్టర్ పరీక్షలు, డిగ్రీ సప్లమెంటరీ పరీక్షల ఫలితాల కోసం కార్యాచరణ జరుగుతోంది. కొన్ని కోర్సుల ఫలితాలు సిద్ధంగా ఉన్నాయి. డిగ్రీ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల వెల్లడి జాప్యం నా దృష్టికి రాలేదు. పరీక్షల నిర్వహణ, ఫలితాలు సకాలంలో వెల్లడించాలని పదే పదే సంబంధిత విభాగం అధికారులకు చెప్పాను. వీలైనంత తొందరలో పీజీ సెమిస్టర్, డిగ్రీ సప్లమెంటరీ పరీక్షలు వెల్లడించేలా చర్యలు తీసుకుంటాం. మూల్యాంకనం చేసిన అధ్యాపకులకు రుసుం ఇచ్చే ఏర్పాట్లు నడుస్తున్నాయి.

- ఆచార్య సాంబయ్య, ఉపకులపతి, తెవివి



పెట్రోల్, డీజిల్ ధరలు గతంలో 15 రోజులకోసారి పెరిగేవి. అర్ధరాత్రి నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేవి. కానీ ఆయిల్ కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో రోజువారీ ధరలను నిర్ణయించడానికి శ్రీకారం చుట్టారు. దీని ప్రకారం ఏరోజుకి ఆ రోజు ధర ప్రకారమే అమ్మకాలు జరపాల్సి ఉంటోంది. దీనిపై వినియోగదారుల్లో కొంత గందరగోళం ఏర్పడుతోంది. పలుచోట్ల బంకుల నిర్వాహకులు ఆరోజు ధరలపై ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేయట్లేదు. ధరలు తగ్గినా పెరిగిన ధరలను కొనసాగిస్తున్నారు. దీంతో చివరకు వినియోగదారుడే నష్టపోవాల్సి వస్తోంది.

ఎక్కడా పక్కాగా లేదు

రోజువారీ ధరలకు సంబంధించి డీలర్లు బోర్డుపై రాసి ఉంచాలి. ఈ ధర ప్రకారమే అమ్మకాలు జరపాలి. అయితే చాలా బంకుల నిర్వాహకులు ఈ నిబంధన పాటించట్లేదు. ఇదే సమయంలో పలు బంకుల నిర్వాహకులు ధరలు తగ్గినా కిందటి రోజున ఎక్కువ ధర ఉన్న ప్రకారం విక్రయాలు జరుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల నిజామాబాద్ నగరంలో వినియోగదారుడు ఓ బంకు సిబ్బందితో ఈ విషయమై వాగ్వాదానికి దిగాడు. ఈ గొడవతో నిర్వాహకులు తిరిగి ధరలను మార్చేశారు.

రోజుకో ధర.. వినియోగదారుడికి దడ..



పెట్రోల్, డీజిల్ ధరల తీరిది

నెలరోజుల్లో లీటరుపై రూ. 4 భారం

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ

ఈ ఏడాది మే ఒకటో తేదీ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకి మారుతున్నాయి. ముఖ్య పట్టణాలను ఆధారంగా చేసుకొని ఆన్‌లైన్‌లో ధరల హెచ్చుతగ్గులు చేస్తున్నారు. ఆరోజు కేటాయించిన ధర ప్రకారమే డీలర్లు అమ్మకాలు జరపాల్సి ఉంటుంది. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐవోసీ తదితర కంపెనీలపై ఆధారపడి ధరలు ఉంటున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా..ధరల మార్పుపై వినియోగదారులకు ప్రత్యేకంగా సమాచారం ఉండట్లేదు. ఉదాహరణకు 29వ తేదీన లీటరు పెట్రోల్ ధర రూ.73.18 ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఈ ధరకు విక్రయించాలి. అయితే దూరం పెరిగిన కొద్దీ 10 నుంచి 50 పైసల వరకు వ్యత్యాసం ఉంటుంది. దీనిపై బంకుల నిర్వాహకులు నోటీసు బోర్డుపై ఆరోజు ధరను స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది.

11 రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు

తేదీ	పెట్రోల్	డీజిల్
29	73.18	61.94
28	73.16	61.95
27	73.12	61.96
26	73.07	61.89
25	73.07	61.94
24	72.93	61.98
23	72.77	61.97
22	72.07	61.98
21	72.56	61.93
20	72.04	62
19	72.39	62.13

రూ.4 పెరుగుదల

గడిచిన నెలరోజుల్లో పెట్రోల్ ధర లీటరుపై రూ.4 పెరిగింది. గతంలో నెలకోసారి ధరలు పెంచిన సమయంలో కేవలం రూ.2 వరకు లీటరుపై పెంచిన సందర్భాలున్నాయి. కానీ, నెలరోజుల్లో పెరిగిన ధరలు పరిశీలిస్తే వినియోగదారుడిపై లీటరుకి రూ.4 అదనపు భారం పెరిగింది. ఈనెల 1న లీటరు పెట్రోల్ ధర రూ.69.24 ఉంటే ప్రస్తుతం ఈ ధర రూ.74 లకు చేరింది.

నెలలో రూ. 3.3 కోట్ల భారం

పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటంతో అంతిమ భారం వినియోగదారులపై తీవ్రంగా పడుతోంది. గత నెల రోజుల వ్యవధిలో లీటరు పెట్రోల్‌పై రూ.4, డీజిల్‌పై రూ.1.50-రూ.2 వరకు పెరిగింది. లీటర్ పెట్రోల్ ఒక్క రూపాయి పెరిగినా రూ.3 లక్షల భారం పడుతుంది. నెలంతా లెక్కేస్తే రూ. 90 లక్షలు భారం పడుతుంది. డీజిల్ లెక్కేస్తే లీటర్‌కు ఒక్కరుపాయి పెరిగినా రూ. 8 లక్షలు, నెలలో అయితే రూ.2.4 కోట్ల భారం పడుతుంది. ఈ నెలలో మొదటి వారం రోజులు లీటరు పెట్రోల్‌పై ఒకరూపాయి భారం పడింది. ఆ తర్వాత పది రోజులు రూ.2 చొప్పున, మరో పది రోజులు రూ.3 చొప్పున భారం వినియోగదారులు భరించాల్సి వచ్చింది. గత మూడ్రోజులుగా లీటరుపై రూ.4 చొప్పున భారం పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం ఒక నెలలో రూ.4 అదనంగా పెరిగితే ఈ మొత్తం కలిపి ఒకనెలలో రూ.3 కోట్లకు పైనే వినియోగదారుడిపై భారం పడుతోంది.

గడిచిన ఐదు నెలల ప్రారంభంలో ధరల్లో వ్యత్యాసాలు ఇలా..



తేదీ	పెట్రోల్	డీజిల్
ఏప్రిల్ 1	70.77	60.64
మే 1	72.68	62.53
జూన్ 1	71.49	61.04
జూలై 1	67.02	58.08
ఆగస్టు 1	69.24	60.38



170 ఉభయ జిల్లాల్లో బంకులు

3 లక్షల లీటర్లు నిత్యం పెట్రోల్ వినియోగం

8 లక్షల లీటర్లు డీజిల్ వినియోగం

ధరల్ని మార్చాల్సిన సమయం ప్రతి రోజు ఉదయం **6** గంటలు

కంపెనీ నిబంధనలు పాటిస్తున్నారు

వెంకట్ నర్సాగౌడ్, పెట్రోలియం డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి

అన్ని బంకుల్లోను ధరలు పెరిగినా, తగ్గినా వాటిని అమలు చేస్తున్నారు. అన్ని కంపెనీల నుంచి పక్కా ఆదేశాలున్నాయి. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ఆరోజు ధరల్ని బోర్డుపై తెలపాల్సి ఉంటుంది. అదే ధరకు విక్రయాలు చేయాలి. ఈ నిబంధనను అన్ని బంకుల్లో పాటిస్తున్నారు. అయితే వినియోగదారులకు ఏదైనా సందేహం ఉంటే బంకుల్లోనే బోర్డుపై డీలర్ కోడ్ నంబరు, ఓ చరవాణి నంబరుని ఉంచుతున్నాం. ఈ నంబరుకి కోడ్ నంబరుని సందేశం ద్వారా పంపితే సదరు బంకులో ఆరోజు ఉండాల్సిన ధరపై సందేశం వస్తుంది.

విలువిద్యలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

దోమకొండ, న్యూస్‌టుడే: విలువిద్య పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి, బంగారు పతకాలు సాధించాలని దోమకొండ తహసీల్దారు సాయిభుజంగరావు, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. బుధవారం దోమకొండలోని గడీ కోటలో ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి విలువిద్య పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గడీ కోట నిర్వాహకులు విలువిద్య శిక్షణను ఇక్కడి విద్యార్థులకు అందించటం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. దోమకొండలోని చాలా మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ఆడటం అభినందించాల్సిన విషయమన్నారు. కార్యక్రమంలో పీజీహెచ్‌ఎం సంతోష్‌కుమార్, పీడీ నర్సింహారెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకన్న, ఉపసర్పంచి కిషన్‌రెడ్డి, పీఆర్టీయూ సాంకేతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజుకుమార్, టీఎస్ పేటా అధ్యక్షుడు బ్రహ్మారాజు, అర్చరీ శిక్షకుడు ప్రతాప్‌దాసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 16 మంది ఎంపిక : దోమకొండ: దోమకొండలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి విలువిద్య పోటీలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 16 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయరని పీడీ నర్సింహారెడ్డి తెలిపారు. ఇండియన్ రౌండ్ అండర్-14 బాలికల విభాగంలో కె.రోహిణి ప్రథమ, ఏ.నందిని ద్వితీయ, అండర్-14 బాలుర విభాగంలో బి.నవీన్‌కుమార్ ప్రథమ, సుప్రీత్‌దాస్ ద్వితీయ, ఎస్.నవీన్ తృతీయ, నితేష్‌గౌడ్ నాలుగో స్థానం, అండర్-17 బాలికల విభాగంలో భవానీ ప్రథమ, బి.నిఖిత ద్వితీయ, శివాని తృతీయ, అండర్-19 విభాగం బాలుర విభాగంలో ఎస్.రాకేశ్ ప్రథమ, ఎన్.అరవింద్ ద్వితీయ, అండర్-19 బాలికల విభాగంలో బి.అఖిల ప్రథమ, రికర్స్ రౌండ్ అండర్-17 బాలికల విభాగంలో కె.సింధూజ ప్రథమ, బి.నిఖిత ద్వితీయ, పి.ఐశ్వర్య తృతీయ, అండర్-14 బాలుర విభాగంలో ఎస్.సుప్రీత్ ప్రథమ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన 16 మందిని రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ విలు విద్య పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు. అక్టోబరు 17, 4వ వారంలో హాకీంపేటలో రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు.





జిల్లా స్థాయి విలువిద్య పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దారు సాయిభుజంగరావు, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర స్థాయి విలు విద్య పోటీలకు ఎంపికైన విద్యార్థులు



సంకల్ప సిద్ధి ప్రమాణం చేయిస్తున్న ఎంపీ బీబీపాటిల్

రైతుల ఆదాయన్ని రెట్టింపు చేయాలి

ఎంపీ బీబీపాటిల్

రుద్రూర్, న్యూస్‌టుడే: వ్యవసాయ ఆదాయన్ని రెండింతలు చేసేలా ప్రజలు సంకల్పం చేసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీపాటిల్ సూచించారు. మండలంలోని అక్బర్‌నగర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంకల్ప సిద్ధి కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి సంకల్ప సిద్ధి నవభారత నిర్మాణం కోసం సంకల్పం అనే ప్రతిజ్ఞను ప్రజా ప్రతినిధులు, రైతులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. వీటిపై శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార ఉత్పత్తులను సరైన పద్ధతిలో నిల్వ చేయడాన్ని సంకల్పంగా తీసుకోవాలని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించుకుని సేంద్రియ ఎరువుల వినియోగాన్ని అధికంగా వాడాలన్నారు. ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పాలనాధికారి రవీందర్ రెడ్డి, సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావు, సర్పంచులు రామాగౌడ్, చంద్రశేఖర్, జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, కేవీకే, పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు, వివిధ గ్రామాల రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి

విద్యుత్తు సమస్యపై అధికారుల నిర్లక్ష్యం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో విద్యుత్తు సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిత్యం సరఫరాలో పలుమార్లు అంతరాయం కలుగుతోంది. బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 8 సార్లు సరఫరా నిలిచింది. లోపాలను చక్కదిద్దడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది.

పోలీసుల పల్లెనిద్ర

ఎల్పుగొండ(మాచారెడ్డి), న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం ఎల్పుగొండలో మంగళవారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువకులు గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులు తచ్చాడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

కామారెడ్డి ఆర్.ఐగా నవీన్‌కుమార్


ఆర్.ఐ నవీన్‌కుమార్

కామారెడ్డి గ్రామీణం: కామారెడ్డి మండల ఆర్ఐ నవీన్‌కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఆయన దేవునిపల్లి వీఆర్వోగా విధులు చేపట్టారు. పదోన్నతిపై కామారెడ్డి ఆర్ఐగా వచ్చారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి హాకీలో టేక్రియాల్ విద్యార్థుల విజయం


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టేక్రియాల్(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 హాకీ పోటీల్లో కామారెడ్డి మండలం టేక్రియాల్ విద్యార్థులు విజయం సాధించారు. బుధవారం పాఠశాలలో గ్రామస్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఎస్ఎంసీ ఛైర్మన్ సాయిలు, ఉపాధ్యాయులు రాధ, సంతోష్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సత్యం, విష్ణువర్ధన్, భువనేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం


లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న ప్రతినిధులు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి మొక్క సంరక్షణకు రక్షణ కంచె అందజేస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, ప్రతినిధులు లింబాద్రి, సతీష్, కైలాస్ లక్ష్మణ్, వహీద్, మహేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద ప్రతిష్ఠించిన గణనాథున్ని బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా టోల్‌ప్లాజా సిబ్బంది జాతీయ రహదారిపై నృత్యాలు చేస్తూ శోభాయాత్ర కొనసాగించారు. సాయంత్రం సిద్ధిరామేశ్వరాలయ సమీపంలోని చెరువులో గణనాథున్ని నిమజ్జనం చేశారు.


టోల్‌ప్లాజా వద్ద నృత్యాలు చేస్తున్న యువకులు

భయం.. భయంగా.. సరస్వతీ నిలయం


చెట్ల నీడన విద్యార్థులతిచదువులు ఇలా...


మూడేళ్ల నుంచి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణం

చెట్ల కింద, శిథిల గదుల్లోనే విద్యార్థుల చదువులు

వేల మందిని ఉన్నతంగా తీర్చిదిద్దిన సరస్వతీ నిలయంపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. విద్యార్థులు భయం భయంగా చదువుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎందరో విద్యార్థులకు దారి చూపిన దోమకొండ బాలుర పాఠశాల దుస్థితిని పట్టించుకునే వారే కరవయ్యారు. గదుల కొరత తీర్చాలని ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకొని ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. చదువులు శిథిల భవనాలు, చెట్ల నీడన కొనసాగుతున్నాయి. వర్షం వస్తే పాఠశాలకు సెలవే. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా అదనపు గదుల నిర్మాణం పూర్తికావడం లేదు. - న్యూస్‌టుడే, దోమకొండ

దోమకొండలోని ఈ పాఠశాలలో 1934లో ఉర్దూ మాధ్యమం తరగతులు ప్రారంభమయ్యాయి. 1952లో తెలుగు మాధ్యమంలో తరగతులు ప్రారంభం కాగా, 1969లో పదో తరగతి బ్యాచ్ మొదలైంది. అప్పట్లో చిన్నపాటి షెడ్డు లాంటి తరగతి గదులు, 40 ఏళ్ల కిందట నిర్మించిన గదులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షాలు పడిన సమయంలో తరచూ పెచ్చులూడటంతో విద్యార్థులు భయం భయంగా పాఠశాలకు వెళ్తున్నారు. పలు సార్లు పైపై మెరుగులతో మరమ్మతులు చేసినప్పటికీ గదుల పరిస్థితి అధ్వానంగా మారింది. పాఠశాలలో ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు ఉండగా, 405 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలోని 16 గదుల్లో 13 గదులు శిథిలావస్థలోనే ఉన్నాయి. పైకా భవనంలో మూడు తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షం పడి, పైకప్పులు తడిగా ఉన్న సమయంలో చెట్ల కిందనే చదవులు కొనసాగిస్తున్నారు.

మూడేళ్లుగా కొనసా...గుతున్న నిర్మాణం

పాఠశాలలో గదుల కొరత సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ విప్ ఆర్ఎంఎస్ఏ-3 పథకం కింద మొదటి అంతస్తుతో కలుపుకుని ఆరు గదులకు గాను రూ. 34.98 లక్షలు మంజూరు చేయించారు. 2014 ఆగస్టు 4న పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి నత్తనడకన పాఠశాల అదనపు గదుల నిర్మాణం కొనసాగుతూనే ఉంది. నేల భాగంలోని మూడు గదులు నిర్మించినా చిన్నపాటి పనులు పూర్తికాలేదు. మొదటి అంతస్తులోని మూడు గదుల నిర్మాణాలకు పిల్లర్లు పూర్తయినా పైకప్పు పడలేదు. సదరు గుత్తేదారు నిర్లక్ష్యంపై బాధ్యులు మందలించినా వారిలో కదలిక లేకపోవడం శోచనీయం.

ప్రహరీ లేక ఇబ్బంది

పాఠశాలకు ప్రహరీ లేదు. ఇటీవల రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా పాఠశాల ముందుభాగంలో ప్రహరీని తొలగించారు. ప్రస్తుతం చెట్ల మొదళ్లు, కొమ్మలు అడ్డంగా పెట్టారు. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రక్షణ కరవైంది. గతంలో పాఠశాలలో చోరీలు జరిగాయి. రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న 13 గదులను తొలగించి, వాటి స్థానంలో కొత్త వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నత్తనడకన కొనసాగుతున్న గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

పెచ్చులూడుతున్నాయి



పాఠశాలలో గదుల కొరత ఉండటంతో చదువులకు ఆటంకంగా ఉంది. వర్షాలకు శిథిలావస్థలో ఉన్న గదులు తడిసిపోయి పెచ్చులూడుతున్నాయి. తరగతి గదిలో పాఠాలు కొనసాగుతున్న సమయంలో భయపడుతున్నాం. భయం భయంగా చదువుకుంటున్నాం.

- గజం ఆనంద్, పదో తరగతి, దోమకొండ

గదుల కొరతను తీర్చాలి



పాఠశాలలో గదుల కొరత తీవ్రంగా ఉంది. గదులు సరిగ్గా లేకపోవటంతో చదువులకు అంతరాయం కలుగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి గదుల కొరత తీర్చాలి. శిథిలావస్థలో ఉన్న గదులను అన్నింటిని తొలగించి, నూతన గదులను నిర్మించాలి.

- దెబ్బ ప్రశాంత్, పదో తరగతి, దోమకొండ

నిధుల కొరతతోనే జాప్యం

- కంది రాజయ్య, ఏఈ, ఆర్ఎంఎస్ఏ, దోమకొండ

గతంలో నిధుల కొరత కారణంగానే అదనపు గదుల నిర్మాణంలో జాప్యం జరిగింది. ప్రస్తుతం నిధులొచ్చాయి. పనులను పూర్తిచేయిస్తాం. పాఠశాలకు మరిన్ని అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపించాం. మంజూరు రాగానే పనులను ప్రారంభించి, సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం.

91వ రోజుకు రిలే దీక్షలు

దోమకొండ, న్యూస్‌టుడే దోమకొండకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ... డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 91వ రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలో నత్తి స్వామి, ఒడ్డె సంపంగి నర్సింలు, చింతల సుమన్, బట్టు సిద్ధరాములు కూర్చున్నారు. వివిధ సంఘాల వారు, రాజకీయ పార్టీల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సాధన సమితి కన్వీనర్ నర్సయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్, ప్రతినిధులు బుర్రి రవికుమార్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న ప్రతినిధులు

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

మాచారెడ్డి: నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మాచారెడ్డి ఎస్సై నరేష్ బుధవారం పేర్కొన్నారు. మాచారెడ్డి మండలంలో ఆయా గ్రామాల్లోని వినాయక మండప నిర్వాహకులు శోభాయాత్ర సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈత రాని వారు విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో వెళ్లకుండా చూడాలన్నారు. మండపాల వద్ద మద్యం, జూదానికి దూరంగా ఉండాలన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం

రామేశ్వర్‌పల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో వీడీసీ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ ఛైర్మన్ తక్కళ్ల నర్సారెడ్డి, డైరెక్టర్లు మాట్లాడుతూ. గ్రామంలో దాతల సహకారంతో రూ. 15 లక్షలు వెచ్చించి గ్రామ దేవతల ఆలయాలు నిర్మించామన్నారు. ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెద్దొళ్ల రమేశ్‌రెడ్డి, ఏలేటి రమేశ్‌రెడ్డి, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, సహాయకార్యదర్శి రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఏక్‌నాథ్, సాయిరెడ్డి, అమర్ సేనారెడ్డి, భూపతిరెడ్డి, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన రామేశ్వర్‌పల్లి వీడీసీ ప్రతినిధులు

కామారెడ్డి

భూ సమగ్ర సర్వే వివరాల నమోదు

బీబీపేట(దోమకొండ): బీబీపేట మండలంలో భూ సమగ్ర సర్వే వివరాల కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ పత్రాలను చూపిస్తూ... వివరాలను నమోదు చేసుకున్నారు. వీఆర్వో కార్యాలయంలో భూ సమగ్ర సర్వే నమోదుకు అందరు తరలి రావటంతో కార్యాలయం సందడిగా మారింది. మిగిలిన రైతులు భూ సమగ్ర సర్వే వివరాలను నమోదు చేసుకోవాలని వీఆర్వో మాణిక్యం తెలిపారు.

రైతు అభ్యున్నతిలో సమన్వయ సంఘాల పాత్ర కీలకం

☛ కమిటీల ఏర్పాటు, భూసర్వేలో శ్రేణులు భాగస్వాములు కావాలి ☛ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

కామారెడ్డి, న్యూస్‌టుడే: రైతు అభ్యున్నతిలో రైతు సమన్వయ సంఘాల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ పేర్కొన్నారు. రైతు సమన్వయ సంఘాల ఏర్పాటుతో పాటు, భూసర్వేలో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గ తెరాస విస్తృత స్థాయి సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని రేణుక కల్యాణ మండపంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా గంప గోవర్ధన్ హాజరై మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం చేయని సాహసాన్ని కేసీఆర్ చేస్తున్నారన్నారు. రైతు బిడ్డగా వారి కష్టాల్ని చూసిన సీఎం వారి అభ్యున్నతికి అనేక కార్యక్రమాల్ని చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం రూ. 17 వేల కోట్ల రుణాల్ని మాఫీ చేసిందన్నారు. అన్నదాతలకు ఇంకా మేలు చేయాలనే ఉద్దేశంతో వచ్చే ఖరీఫ్ నుంచి పెట్టుబడి కోసం ఏటా ఎకరాకు రూ. 8 వేల చొప్పున ఇస్తామని, ఈ సొమ్ము నేరుగా రైతులకే అందాలని, అక్రమాలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో భూ రికార్డుల ప్రక్షాళన, రైతు సమన్వయ సంఘాల ఏర్పాటు, ఇతర మార్పులకు కేసీఆర్ నిర్ణయించారన్నారు. సరైన భూ రికార్డులు లేకపోవటం, రెవెన్యూ యంత్రాంగం చేసే మాయాజాలంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వంద ఎకరాల భూమి ఉంటే రెండు వేల ఎకరాలకు పట్టాలిస్తున్నారన్నారు. ఈ పరిస్థితులను గ్రహించిన ముఖ్యమంత్రి సమగ్ర భూ సర్వేతోపాటు, సమూల మార్పులకు శ్రీకారం చూట్టారన్నారు. ఇందుకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. సర్వే అనంతరం పట్టా పాసుపుస్తకం స్థానంలో యూనిక్ కార్డు జారీ చేస్తారని, భూమి అమ్మిన కొనుగోలు చేసిన తక్షణమే రికార్డుల్లో మార్పులు జరుగుతాయన్నారు. వచ్చేనెల 1 నుంచి 5 వరకు గ్రామ సంఘాలు, ఆ తర్వాత మండల, జిల్లా, రాష్ట్ర సంఘాలు ఏర్పాటవుతాయన్నారు. 11 నుంచి 14 వరకు మండలాల వారీగా అవగాహన సమావేశాలు ఉంటాయన్నారు. సెప్టెంబరు 15 నుంచి క్షేత్రస్థాయిలో భూ సర్వే జరుగుతుందన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా రైతు సమన్వయ సంఘాల ఏర్పాటు జరుగుతుందని, కామారెడ్డి నియోజకవర్గంలో 85 రెవెన్యూ గ్రామాలున్నాయన్నారు. మహిళలతోపాటు, ఆదర్శ రైతులకు, ఆయా సామాజిక వార్గాలకు ఇందులో సముచిత స్థానం కల్పించాలన్నారు. వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు, సమన్వయ కమిటీ సభ్యులు అందరూ కలిసి భూ సర్వేలో పాల్గొంటారన్నారు. తాను కూడా నిత్యం కొన్ని గ్రామాలను సందర్శిస్తానని గంప గోవర్ధన్ తెలిపారు. సంఘాల ఏర్పాటుతోపాటు, భూ సర్వే సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత తెరాస శ్రేణులపై ఉందన్నారు. రైతు సంఘాలకు ప్రభుత్వం రూ. 500 కోట్ల మూల నిధితోపాటు, రూ. 6 వేల కోట్ల బ్యాంకు గ్యారంటీ ఇస్తుందన్నారు. క్లస్టర్ల వారీగా సమావేశ మందిరాల నిర్మాణం చేపడతారన్నారు. గిట్టుబాటు ధర లేని సమయంలో రైతుల నుంచి సమన్వయ సంఘాలు సరకును కొనుగోలు చేస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు వారి మనుగడ కష్టమవుతుందని అడ్డంకులు సృష్టిస్తున్నాయన్నారు. కేసులు వేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఆరోపించారు. డీసీఎంఎస్ ఛైర్మన్, మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ముజిబొద్దీన్ మాట్లాడుతూ.. ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్‌రావు, రాజేశ్వర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుష్మ, జడ్పీటీసీ సభ్యులు మధుసూదన్‌రావు, రమేశ్, లక్ష్మి, ఎంపీపీలు మంగమ్మ, బాల్ రాజవ్వ, సుదర్శన్, డీసీసీబీ ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు కిష్టాగౌడ్, చంద్రారెడ్డి, పట్టణ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రమేశ్, ఆంజనేయులు, అమృతారెడ్డి, లక్ష్మారెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, కృష్ణమూర్తి, నాయకులు వెంకటిగౌడ్, వెంకట్‌రావు, మోహన్‌రెడ్డి, మసూద్, బల్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తెరాసలో చేరిక

అంబారిపేట్(దోమకొండ), న్యూస్‌టుడే: దోమకొండ మండలం అంబారిపేటకు చెందిన గౌడ సంఘం సోదరులు కొందరు బుధవారం తెరాసలోకి చేరినట్లు పార్టీ మండలాధ్యక్షుడు కుంచాల శేఖర్ తెలిపారు. వార్డు సభ్యులు పిట్ల శంకర్, రాజాగౌడ్, ఎల్లాగౌడ్, మైసాగౌడ్, పెంటాగౌడ్, లచ్చాగౌడ్, దోమకొండ రాజాగౌడ్‌లతో పాటు 30 మంది కాంగ్రెస్ నుంచి తెరాసలోకి చేరినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వారికి పార్టీ కండువా వేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మధుసూదన్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ సలీం, పార్టీ నాయకులు కొమ్మటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



తెరాస కండువా వేస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

మండపాల వద్ద అన్నదానాలు

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంతో పాటు రామేశ్వర్‌పల్లి గ్రామాల్లోని గణేశ్‌మండలపాల వద్ద నిర్వహకులు బుధవారం అన్నదానం చేశారు. భిక్కనూరు ఉషోదయ యువజన సంఘం భక్తులకు అన్నదానం చేయగా, రామేశ్వర్‌పల్లిలో పెరిక రమేశ్ గణేశ్ మండపం వద్ద అన్నదానం చేశారు. పెద్దమల్లారెడ్డి హరిహరదేవాలయంలో నెలకొల్పిన వినాయకుడికి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో 41 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.



పెద్దమల్లారెడ్డిలో వినాయకుడికి 41 రకాల ప్రసాదాలు సమర్పించిన భక్తులు

సామూహిక సెలవుకు మద్దతుగా వినతి

సంగమేశ్వర్(దోమకొండ), న్యూస్‌టుడే: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సామూహిక సెలవు కోరుతూ... బుధవారం ఉపాధ్యాయులు ఎంఈవో సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వరశర్మ, సురేఖ, మహేష్, యాదగరి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే సార్థకత

కామారెడ్డి పట్టణం: ఉత్తమ సేవలతోనే సార్థకత చేకూరుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లాగ్రంథపాలకుడు కుమారస్వామి పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. రెండు జిల్లాల గ్రంథాలయాల కార్యదర్శులు నర్సింలు, రాజు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కుమారస్వామి చక్కటి సేవలందించారని ప్రశంసించారు. కామారెడ్డి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సురేష్, ప్రతినిధులు పాల్గొన్నారు.

రత్నగిరిపల్లిలో రైతులకు శిక్షణ

రత్నగిరిపల్లి, (మాచారెడ్డి): రత్నగిరిపల్లిలో రైతులకు జాతీయ ఆహార భద్రత పథకంపై బుధవారం శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎస్‌బీడీపై అవగాహన కల్పించారు. పీఎస్బీఈ, ఫ్రోపీనోపాస్, లిక్విడ్ మైక్రో న్యూట్రిషియన్ తదితరాలను రాయితీపై అందజేశారు. వీటిని వాడి అధిక దిగుబడులను సాధించాలని ఏడీఏ మహేశ్వరి రైతులకు చెప్పారు.

నేడు ఉమ్మడి జిల్లాల ఎస్‌జీఎఫ్ చదరంగం, తైక్వాండో పోటీలు

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల అంతర్ పాఠశాలల చదరంగం, తైక్వాండో టోర్నీ, రాష్ట్ర స్థాయికి క్రీడాకారుల ఎంపిక ఉంటుందని ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు వెంకటి, పవన్ తెలిపారు. అండర్ -14, 17 బాలురు, బాలికలు నిజామాబాద్‌లోని బాలభవన్‌లో జరిగే చదరంగం పోటీలకు హాజరు కావాలన్నారు. తైక్వాండో అండర్ -14, 17 బాలురు, బాలికల పోటీలకు నిజామాబాద్ చంద్ర స్కూల్‌లో హాజరు కావాలన్నారు. చెస్‌లో పాల్గొనడానికి ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు క్రీడాకారులకు అనుమతి ఇచ్చామన్నారు. చెస్ బోర్డులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే వారికి బోనాఫైడ్, ఆధార్‌కార్డు ఉండాలన్నారు. ఉదయం 10 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కుమార్, పీడీ నర్సింహారెడ్డి



సంగమేశ్వర్‌లో విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో సంజీవరెడ్డి

నలుగురికి జిల్లా స్థాయి పతకాలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ బాలుర పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పతకాలు సాధించారు. పి.సాయిరాం 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, జి.ఆనంద్ 100 మీ.ల పరుగులో ద్వితీయ స్థానం, కె.సాయికుమార్ డిస్క్‌త్రోలో ద్వితీయ, ఆర్. భరత్ షాట్‌పుట్‌లో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వీరిని రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశారని పీడీ నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులు అభినందించారు.

సంగమేశ్వర్(దోమకొండ), న్యూస్‌టుడే: దోమకొండ మండలం సంగమేశ్వర్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.నవీత జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మూడు బహుమతులు గెలుచుకోవడంతో బుధవారం ఎంఈవో సంజీవరెడ్డి అభినందించారు. ప్రార్థన సమయంలో ఆయన పాఠశాలను తనిఖీ చేసి, ఆమెను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, వెంకటేశ్వరశర్మ, మహేష్, సుభాన్‌రెడ్డి, శ్రీనివాస్, సురేఖ పాల్గొన్నారు.



గూడెంలో హోమం నిర్వహిస్తున్న ప్రతినిధులు

వైభవంగా గణపతి హోమం

నర్సన్నపల్లి, గూడెం, ఉగ్రవాయి, అడ్లూర్, దేవునిపల్లి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానాలు చేపట్టారు. గూడెంలో హనుమాన్ సేనా ప్రతినిధులు గణపతి హోమం నిర్వహించారు. దేవునిపల్లిలో నెహ్రూయూత్ క్లబ్, నర్సన్నపల్లిలో హనుమాన్ ఫ్రెండ్స్ యూత్, ఉగ్రవాయిలో ఆదర్శయూత్, అడ్లూర్‌లో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చిన్ననర్సింలు, మేడిపల్లి నర్సింలు, పోచాగౌడ్, కిషన్, రమేష్, నారాయణరెడ్డి, శ్రీను, బాల్‌నర్సింలు, మల్లేష్, ప్రవీణ్ రెడ్డి, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.



బీబీపేటలో 42 రకాల ప్రసాదాలను నైవేద్యం పెట్టి పూజలు చేస్తున్న భక్తులు

42 రకాల ప్రసాదాలతో నైవేద్యం

బీబీపేట(దోమకొండ), న్యూస్‌టుడే: బీబీపేట వాసవీక్లబ్ మండపం వద్ద బుధవారం రాత్రి వినాయకునికి భక్తులు విశేష పూజలు చేశారు. 42 రకాల ప్రసాదాలను స్వామి వారికి నైవేద్యంగా పెట్టి పూజలు చేశారు. మహిళా భక్తులు మంగళహారతులు పట్టి మొక్కుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రతినిధులు బాశెట్టి నాగేశ్వర్, విశ్వమోహన్, అర్వపల్లి వీరేశం, నాగభూషణం, రామచంద్రం, ఉప్పల బాల్‌రాజయ్య, తొడుపునూని రమేశ్, దుద్దెల విశ్వప్రసాద్, డాక్టర్ హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్తు కార్మికుల సమావేశానికి హాజరైన ప్రతినిధులు

విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఆర్‌వీకేస్ సంఘం పేర్కొంది. బుధవారం జిల్లాకేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. వచ్చే నెల 8వ తేదీన జరిగే ఎన్నికల్లో బల్బ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో ప్రతినిధులు గౌస్, సుధాకర్, జాని, బాపురెడ్డి, హన్మయ్య, శ్రీనివాస్, స్వామి, రాజేందర్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.



మైక్రో ఏటీఎంలను పంపిణీ చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ పట్వారీ గంగాధర్‌రావు

సహకార సంఘాలకు మైక్రో ఏటీఎంలు

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని సహకార సంఘాల్లో మినీ ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఉభయ జిల్లాల్లోని 140 సంఘాలకు ఒక్కో మైక్రో ఏటీఎంను ఎన్డీసీసీబీ ఛైర్మన్ పట్వారీ గంగాధర్‌రావు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. నగదు రహిత లావాదేవీల్లో భాగంగా ఎరువులు, విత్తనాలకు వచ్చే రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ఈ ఏటీఎంలు ఉపయోగపడతాయని ఛైర్మన్ వెల్లడించారు. నిజామాబాద్‌లోని జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ అధికారులు శ్రీనివాస్, రాజశేఖర్, ఎన్డీసీసీబీ సీఈఓ అనుపమ, నాబార్డు ఏజీఎం వాసుదేవరావు, డీసీసీబీ జనరల్ మేనేజర్లు లింబాద్రి, సుమమాల, గజానంద్, సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సాధన సమితి నూతన కార్యవర్గం

కామారెడ్డి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర గౌడ వైన్స్, బార్, బేవరీస్ రిజర్వేషన్ పోరాట సాధన సమితి నూతన కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. స్థానిక రేణుక ఆలయంలో సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర వైస్‌ఛైర్మన్‌గా మోతె బాల్‌రాజ్‌గౌడ్, కార్యదర్శిగా వేణుగోపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా చంద్రాగౌడ్, నారాగౌడ్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా హరికిషన్‌గౌడ్‌లను నియమిస్తూ రాష్ట్ర ఛైర్మన్ జైహింద్‌గౌడ్ పత్రాన్ని అందజేశారు.

వాలీబాల్ ఉభయ జిల్లాల విజేతలు వీరే

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఉభయ జిల్లాల వాలీబాల్ టోర్నమెంటులో బాలుర విభాగంలో కామారెడ్డి వశిష్ట కళాశాల విద్యార్థులు ప్రథమ, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ, గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ బహుమతి పొందారు. విజేతలను బుధవారం అధికారులు అభినందించారు. కార్యక్రమంలో అధికారులు కాశయ్య, షేక్‌సలీం, కార్యదర్శి గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, అశోక్, సంతోష్, నయాబ్ రసూల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉభయ జిల్లాల వాలీబాల్ టోర్నీ విజేతలను అభినందిస్తున్న అధికారులు

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉభయ జిల్లాల ఇంటర్మీడియట్ స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. రెండు జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో కబడ్డీ పోటీల్లో 57 జట్లు, బాలికల విభాగంలో 45 జట్లు పాల్గొన్నాయి. కబడ్డీ పోటీలను బుధవారం కామారెడ్డి ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్ షేక్ సలీం ప్రారంభించారు. పోటీలు గురువారం కామారెడ్డి ప్రభుత్వ కళాశాల మైదానంలో జరుగుతాయని ఉభయ జిల్లాల కార్యదర్శి గంగాధర్ తెలిపారు. ఖోఖోలో పాల్గొనే క్రీడాకారులు జట్ల వివరాలు గురువారం ఉదయం 9 గంటలలోపు తమకు తెలియజేయాలని సూచించారు.



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఉభయ జిల్లాల కబడ్డీ విజేతలు వీరే

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే : కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన ఉభయ జిల్లాల ఇంటర్మీడియట్ కబడ్డీ అండర్ -19 బాలికల విభాగంలో కామారెడ్డి సాందీపని కళాశాల ప్రథమ, లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానం దక్కించుకుంది. బాలుర విభాగంలో కామారెడ్డి శ్రీభారతి జూనియర్ కళాశాల ప్రథమ, డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, అశోక్, నయాబ్ రసూల్, సంతోష్, భాస్కర్‌రెడ్డి తెలిపారు. విజేతలకు గురువారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు.



నియామకపత్రాలు అందజేస్తున్న ఉపకులపతి సాంబయ్య

గవర్నింగ్ బాడీల్లో సహాయ ఆచార్యులు

● ఉత్తర్వులిచ్చిన ఉపకులపతి సాంబయ్య

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పడిన పదేళ్లలో తొలిసారిగా అనుబంధ కళాశాలల గవర్నింగ్ బాడీల్లో సహాయ ఆచార్యులకు స్థానం కల్పిస్తూ బుధవారం ఉపకులపతి ఆచార్య సాంబయ్య ఉత్తర్వులిచ్చారు. సంబంధించిన సహాయ ఆచార్యులకు నియామకపత్రాలు అందజేశారు. ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి వర్సిటీకి మంచి పేరు తేవాలని సహాయ ఆచార్యులకు సూచించారు. ఇది విప్లవాత్మక చర్య అని, సహాయ ఆచార్యులకు సముచిత గౌరవం ఉపకులపతి ఇచ్చారని వారు తెలిపారు. రిజిస్ట్రార్ విద్యావర్ధిని, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ సత్యనారాయణచారి, అధ్యాపకులు సాయిలు, జమీల్, శిరీష, రాజారాం, రాంబాబు, ఆంజనేయులు, ప్రసన్నరాణి, సత్యనారాయణ, పున్నయ్య ఉన్నారు.

అర్చనలు.. అన్నదానాలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో యువజన సమాఖ్య గణేశ్ మండలి వద్ద బుధవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎల్కంటి రవీందర్‌గౌడ్, గోనె శ్రీను, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఓం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శేర్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కృష్ణహరి, కోశాధికారి రాములు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో యువజన సమాఖ్య గణేష్ మండలి ఆధ్వర్యంలో..

అయ్యప్ప ఆలయంలో అన్నదాన సేవ ప్రారంభం

కామారెడ్డి పట్టణం: జిల్లా కేంద్రంలో అయ్యప్ప ఆలయంలో బుధవారం అన్నదాన సేవను ప్రతినిధులు ప్రారంభించారు. ప్రతి వారం అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చీలప్రభాకర్, ప్రతినిధులు ముప్పారపు ఆనంద్, నూకల ఉదయ్, కుంబాల రవి, శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



అయ్యప్ప ఆలయ ఆవరణలో అన్నదాన సేవను ప్రారంభించిన ప్రతినిధులు

శోభాయాత్ర మార్గం పరిశీలన

కామారెడ్డి, న్యూస్‌టుడే: వినాయక నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని బుధవారం అధికారుల బృందం పరిశీలించింది. జిల్లా కేంద్రంలోని ఆయా మార్గాలతోపాటు, విగ్రహాల ఊరేగింపు కొనసాగే అడ్లూర్‌ఎల్లారెడ్డి చెరువును అధికారులు పరిశీలించారు. సిరిసిల్లరోడ్డు, స్టేషన్‌రోడ్డు, సుభాష్‌రోడ్డు, వేణుగోపాల్‌స్వామిగుడిరోడ్డు, పెద్దబజార్, రైల్వేకమాన్, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా చెరువు వరకు మార్గాన్ని చూసి.. ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారులపై గుంతలు లేకుండా చూడాలన్నారు. అడ్డుగా ఉండే విద్యుత్తు తీగల తొలగింపుపై చర్చించారు. ఆర్డీవో శ్రీను, డీఎస్పీ ప్రసన్నరాణి, తహసీల్దార్ రవీందర్, పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్, ఎస్సైలు ఉన్నారు.

అవినీతి మరక

(మొదటి పేజీ తరువాయి)

లేదు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుందామనుకొన్న లబ్ధిదారులకు మంజూరు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నాం...

▲ జిల్లాలోని రామారెడ్డి మండలం మద్దికుంటకు చెందిన 200 కుటుంబాలు మరుగుదొడ్ల నిర్మాణాలు చేసుకుంటామని ఒక్కో యూనిట్‌కు లబ్ధిదారుని పేరిట రూ.900 చొప్పున డీడీలు తీసి గ్రామసమాఖ్యకు చెల్లించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు వారికి అనుమతులు మంజూరు చేయకపోవడం గమనార్హం. జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు. అంటే జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

▲ బీబీపేట మండలంలో సైతం మరుగుదొడ్ల నిర్మాణాలకు పలువురు లబ్ధిదారులు గ్రామ సమాఖ్యలకు రూ. 900ల చొప్పున డీడీలు తీసి చెల్లించినా ఇంతవరకు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయలేదు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో సాంకేతికతతో పాటు వివిధ రకాల కారణాలను చూపుతూ నాలుగు నుంచి ఆరునెలల కాలంపాటు బిల్లులు చెల్లింపులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

అక్రమాలు ఇలా

▲ రామారెడ్డి మండలం రెడ్డిపేటలో 360 మందికి ఏడాదిన్నర కిందట వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయి. నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కావడం లేదు. ఉన్నతాధికారులు ప్రశ్నిస్తే... డబ్బులు వస్తేనే పనులు చేపడతామని లబ్ధిదారులు చెబుతున్నారని క్షేత్రస్థాయి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు చెప్పారు. దీంతో అప్పటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పాలనాధికారి యోగితారాణా తక్షణమే స్పందించి రూ.16.29 లక్షలు గ్రామకమిటీకి విడుదల చేశారు. అనంతరం మరోసారి రూ. 70వేలను అదేఖాతాలోకి జమచేశారు. ఇలా వచ్చిన నిధుల్లోంచి రూ.14లక్షలకు పైచిలుకు ఖర్చయినా అక్కడ పనుల్లో మాత్రం పురోగతి కనిపించడంలేదు. ఇప్పటి వరకు గ్రామంలో కేవలం 43 మరుగుదొడ్లు మాత్రమే పూర్తయ్యాయని స్వయంగా గ్రామసర్పంచి పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లకు రూ.5.16లక్షలు పోనూ మిగిలిన నిధులు ఏమయ్యాయో అధికారులకే తెలియాలి. గ్రామంలో పలువురి మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు చెల్లించినట్లు అధికారుల దస్త్రాల్లో చూపుతున్నా ఈ విషయంపై లబ్ధిదారులను ఆరా తీస్తే అసలు మాకు ఆవిషయం తెలియదనడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

▲ ఇదే విధంగా బీబీపేట మండలంలోని యాడారంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేసుకొన్న లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఒక్కో యూనిట్‌కు ఇవ్వాల్సిన ఇటుకలను సైతం కాజేసినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

ఆరు నెలల నుంచి బిల్లు రాలేదు

మరుగుదొడ్డి నిర్మాణం పూర్తిచేసుకొని ఆరునెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లు రాలేదు. మేస్త్రీకి రూ.2వేలు, పైకప్పు రేకుల కొనుగోలుకు రూ.వెయ్యి వరకు ఖర్చు చేశాం. అధికారులను అడిగితే రేపు మాపు అంటున్నారు. అప్పు చేసి నిర్మాణం చేశాం.

- పిడుగు లావణ్య, యాడారం



అనుమతికి రూ.900 చెల్లించాను

మరుగుదొడ్డి నిర్మాణం కోసం ఏడాది కిందట గ్రామ సమాఖ్యకు రూ.900 డీడీ తీసిచ్చాను. ఇప్పటి వరకు నిర్మాణానికి అనుమతి మంజూరు చేయడం లేదు. పలుమార్లు అధికారులు చుట్టూ తిరిగినా లాభం లేదు. నిర్మాణం సగం పూర్తి చేసి డబ్బులు లేక మధ్యలోనే ఆపేశాను.

- జాల గౌరవ్వ, బీబీపేట



అక్రమాలపై విచారణ చేస్తాం

మరుగుదొడ్ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగినట్లయితే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.. బిల్లులు రాని వాటికి వారం రోజుల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. రెడ్డిపేట,మద్దికుంట గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి అక్రమాలను నిగ్గుతేల్చి కఠిన చర్యలు తీసుకుంటాం.

- చంద్రమోహన్‌రెడ్డి, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి



మార్పు బాట.. ప్రగతి మాట

☛ మద్యనిషేధంతో వెలుగులు
☛ ఆర్థికంగా నిలదొక్కుకొంటున్న కుటుంబాలు
☛ ప్రశాంత జీవనంలో పల్లెలు



ఈ చిత్రంలో కన్పిస్తున్న గ్రామం పేరు : తిమ్మోజీవాడి. సదాశివనగర్ మండలం. గ్రామ జనాభా : 871 మహిళలు : 451 పురుషులు : 420 మంది ఉన్నారు. ఇక్కడ గత 8 సంవత్సరాలుగా మద్యనిషేధం అమలు జరుగుతోంది.



సదాశివనగర్, న్యూస్‌టుడే

మద్యనిషేధం అమలు చేయడం వల్ల గ్రామాల్లో మార్పు కన్పిస్తోంది. పలు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొంటున్నాయి. గతంలో గ్రామాల్లో నిత్యం మద్యం తాగి భర్తలు భార్యలతో గొడవ పడే వారు. నిత్యం గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొని ఉండేది. పలు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవి. మద్యం విక్రయాలు గ్రామాల్లో నిలిపివేస్తే ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని ఆయా గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకొని గత 8 ఏళ్లుగా సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఈ గ్రామాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలను గ్రామీణులు తెలుసుకున్నారు. దీనితో గ్రామాల్లో నిత్యం ఘర్షణలు జరిగేవి. దీంతో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయేవి. యువకులు అనారోగ్యం బారిన పడి మంచం పట్టేవారు. మద్యనిషేధం అమలు చేస్తే తమ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయని స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు భావించారు. తమ గ్రామాల్లో మద్యం విక్రయాలు చేపట్టవద్దని గ్రామీణులు ఆయా గ్రామాల్లో సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. విక్రయించిన వారికి రూ. 25 వేల జరిమానా విధిస్తామని, విక్రయాల సమాచారం అందించిన వారికి రూ.500 నజరానా చెల్లిస్తామని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని యువకులు, మహిళలు నిర్ణయం తీసుకోవడం వల్ల మద్యనిషేధం అమలు జరుగుతోంది. మద్యానికి వెచ్చించే సొమ్మును కొందరు తమ పిల్లల పేరిట బ్యాంకుల్లో నిల్వ చేసుకుంటున్నారు. మరి కొందరు వ్యవసాయ పనులకు పెట్టుబడిగా వినియోగించుకుంటున్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల్లో ఒకటి మద్యం. సంపాదిస్తున్న దానిలో మద్యం కోసం వెచ్చిస్తున్న సొమ్ముతో సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. మద్యానికి బానిసలై ఒళ్లు గుల్ల చేసుకోవడం ఒక ఎత్తైతే నేరాలకు పాల్పడటం మరోభాగం. అనారోగ్యంతో తనువు చాలించినా, మద్యం మత్తులో నేరం చేసినా లేక బలైనా వారి కుటుంబం చిన్నాభిన్నమవుతోంది. రోడ్డున పడుతున్న కుటుంబాన్ని ఆదుకొనేవారు లేక పోతే అంతే సంగతులు. కుటుంబం, గ్రామాల్లో అశాంతికి కారణమవుతున్న మద్యానికి దూరంగా ఉండటం మేలు అని గ్రహించారు. దీనికి వ్యయం చేస్తున్న సొమ్ముతో పిల్లలకు చదువు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, సౌకర్యాల వృద్ధికి వినియోగించుకుంటున్నారు. కుటుంబాలు సంతోషంగా ఉంటున్నాయి. ఆ పల్లె సీమల్లో ప్రజల్లో ఆనందం నెలకొంది.

రూ 1.86 లక్షలు నిల్వ చేశాం



గీతాబాయి, గ్రామస్థురాలు

మద్యం విక్రయాలు మా గ్రామంలో నిలిపివేయడం వల్ల మా పిల్లల పేరిట రూ. 1.86 లక్షలు నిల్వ చేశాం. గ్రామంలో గతంలో నిత్యం గొడవలు జరిగేవి. ఇప్పుడు గొడవలు లేవు. ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. ఆర్థికంగా పరిపుష్టిని సాధిస్తున్నాం.

నిషేధం అమలు చేస్తున్న గ్రామాలు : 11

కామారెడ్డి జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 11 గ్రామ పంచాయతీల్లో సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉంది. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని సదాశివనగర్ మండలం తిమ్మోజీవాడి, తుక్కోజివాడి, లింగంపేట మండలం సురాయిపల్లి, బాణాపూర్, నాగిరెడ్డిపేట మండలం వెంకంపల్లి, పోచారం. కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి మండలం క్యాసంపల్లి, భిక్కనూర్ మండలం అంతంపల్లి, తలమడ్ల, ఆరేపల్లి గ్రామాలు. జుక్కల్ నియోజక వర్గంలోని పిట్లం మండలం గోద్మెగాం .

ఎలాంటి కేసులు నమోదు కాలేదు



మోహన్‌రావు, సర్పంచి, తిమ్మోజీవాడి

ఆంక్షలకు కట్టుబడి ఉన్నాం. గ్రామంలో మద్య నిషేధం అమలు కోసం గతంలో గ్రామంలో విక్రయాలు ఎవరైనా జరిపితే రూ. 25 వేలు జరిమానా విధిస్తామని, సమాచారం అందించిన వారికి రూ. 500 నజరానా ఇస్తామని తీర్మానం చేసుకున్నాం. గ్రామంలో పలు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయి. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. ఇప్పటి వరకు మాగ్రామంలో ఎలాంటి పోలీసు కేసులు నమోదు కాలేదు.

పంటల సాగుకు పెట్టుబడిగా



దేవేందర్, యువకుడు

ఎనిమిదేళ్ల క్రితం స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు మద్య నిషేధం అమలు చేయడం వల్ల గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పడింది. మద్యానికి ఖర్చు చేసే సొమ్మును పొదుపు చేసుకొని పంటల సాగుకు పెట్టుబడిగా వినియోగిస్తున్నాం. బ్యాంకుల వద్దకు వెళ్లవల్సిన అవసరం లేదు. అన్ని వర్గాల ప్రజలు అమలుకు సహకరిస్తున్నారు.



ఈ చిత్రంలో కన్పిస్తున్న గ్రామం పేరు : వెంకంపల్లి. నాగిరెడ్డిపేట మండలం. గ్రామ జనభా : 580 మహిళలు : 300, పురుషులు : 280 మంది ఉన్నారు. ఇక్కడ గత 8 ఏళ్లుగా మద్యం విక్రయాలు కొనసాగడం లేదు. మద్యం నిషేధం అమల్లో ఉంది.

పొదుపునకు అవకాశం



చంద్రకళ, గ్రామస్థురాలు

మద్యనిషేధం అమలు చేయడం వల్ల దీనికి వెచ్చించవల్సిన డబ్బులను మేము పొదుపు చేయడం వల్ల రూ.1.10 లక్షల వరకు నిల్వ చేసుకున్నాం. ఆర్థికంగా రాణిస్తున్నాం. కుటుంబ సభ్యుల మధ్య గొడవలకు చరమగీతం పాడాం. పిల్లలతో సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నాం. ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఉంటున్నాం.

ఆర్థిక క్షేత్రం



మాల్తుమ్మెద విత్తనక్షేత్రం కార్యాలయ భవనం



కంది పంటకు కలుపు తీస్తున్న మహిళలు

☛ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో మాల్తుమ్మెద ☛ ఖరీఫ్‌లో 310 ఎకరాల సాగు

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే

గతంలో ఘన చరిత్ర కలిగిన విత్తనక్షేత్రం..కాలక్రమేన అధికారులు, సౌకర్యాలు లేక అంధకారంలోకి వెళ్లిన మాల్తుమ్మెద విత్తనక్షేత్రం మూడేళ్ల నుంచి దినదినాభివృద్ధి చెందుతూ..తిరిగి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామ శివారులో ఉన్న విత్తన క్షేత్రం 741 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 1976లో దీనిని ఏర్పాటు చేశారు. 838 సర్వే నెంబర్‌లో 360 ఎకరాలు, 834 సర్వేనంబర్‌లో 381 ఎకరాల భూమి ఉంది. అందులో 838 సర్వేలోని 300 ఎకరాలు మాత్రమే సాగులో ఉంది. కాగా ఈ ఖరీఫ్‌లో తొలి సారిగా 834 సర్వేనెంబర్‌లోని 150 ఎకరాల వరకు కంది పంట సాగు చేస్తున్నారు. రబీలో 106 ఎకరాల్లో వరి పంట సాగు చేసి అధునాతన వంగడాలను ఉత్పత్తి చేశారు. 2300 క్వింటాళ్ల దిగుబడి సాధించి రూ.70 లక్షల ఆదాయం సమకూర్చారు. ఇక్కడ పండించిన వరి వంగడాలు ఆర్‌ఎన్‌ఆర్ (తెలంగాణ సోనం), బతుకమ్మ, కూనారం సన్నాలు రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ పెరిగి ప్రత్యేక గుర్తింపు సాధించాయి. రాష్ట్ర స్థాయి అధికారులు క్షేత్రం ఏడీఏ వీరాస్వామిని అభినందించారు. దీంతో ఖరీఫ్‌లో..310 ఎకరాల్లో విత్తనోత్పత్తి చేపట్టేందుకు అనుమతులు తీసుకొని సాగు చేపడుతున్నారు. దీంతో క్షేత్రం భూములు దుక్కుల పనులు, వేస్తున్న పంటలతో కళకళలాడుతుంది. క్షేత్రానికి పూర్వవైభవం సంతరించుకోవడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శంగా..

రాష్ట్రంలో 10 విత్తన క్షేత్రాలున్నాయి. అందులో ప్రస్తుతం మాల్తుమ్మెద విత్తనక్షేత్రం ప్రథమ స్థానంలో ఉంది. క్షేత్రంలో రబీలో 106 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఈ ఖరీఫ్‌లో 310 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. అందులో 200 ఎకరాలు కంది, 100 ఎకరాల్లో సోయా, పదెకరాల్లో వరి వంగడాలు వేస్తున్నారు. అధికారులు నెల రోజులుగా పనులు చేపట్టడంలో నిమగ్నమయ్యారు. సాగు నీటి సౌకర్యాలు అరకొరగా ఉన్నందున వర్షాలు కురిస్తేనే పంటలు చేతికి వస్తాయని క్షేత్రం అధికారులు చెబుతున్నారు. క్షేత్రంలో సాగునీరు ఏర్పాటు చేస్తే రాష్ట్రంలోనే ఆదర్శక్షేత్రంగా మార్చేందుకు అన్ని అర్హతలున్నాయని అధికారులు చెబుతున్నారు.

విత్తనాలపై నమ్మకం పెంచేలా చేస్తాం

- వీరాస్వామి, ఏడీఏ

మాల్తుమ్మెద విత్తనక్షేత్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. సాగునీటి సౌకర్యం, ప్రాసెసింగ్ యూనిట్, ల్యాబ్, ఉద్యోగులను నియమిస్తే నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేస్తాం. విత్తనాల కోసం రైతులు నమ్మకంతో క్షేత్రానికి వచ్చేలా చేయవచ్చు. క్షేత్రం అభివృద్ధిలో రాష్ట్ర కమిషనర్, జిల్లా పాలనాధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

రూ 2.90 కోట్లతో అభివృద్ధి పనులు..

విత్తనక్షేత్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనుల నిమిత్తం రూ.2.90 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో అంతర్గత రోడ్లు, 5 గోదాంలు, 5 ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలు, భవనం, కంచె ఏర్పాటు పనులు చేపడుతున్నారు. ఆరుమాసాల్లో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పోచారం నుంచి సాగునీటికి ప్రతిపాదనలు

పోచారం ప్రాజెక్టు నుంచి విత్తనక్షేత్రానికి సాగు నీటిని తరలించేందుకు అధికారులు రూ.14 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. కాగా నిర్మాణం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలించి వెళ్లారు. గోదావరి బేసిన్ అధికారులు సందర్శిస్తే త్వరలో టెండర్లు పూర్తి చేసుకొని పనులు ప్రారంభించనున్నారు. పనులు పూర్తయితే విత్తనక్షేత్రం భూములు సస్యశామలం అవుతాయని, దేశానికే క్షేత్రం ఆదర్శంగా మారుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడున్నంత సాగు భూమి రాష్ట్రంలో ఏ క్షేత్రంలో కూడా లేదు. రాష్ట్రంలోని 10 విత్తనక్షేత్రాల్లో వంద నుంచి 300 ఎకరాలలోపే భూములున్నాయి. మాల్తుమ్మెదలో మాత్రం 741 ఎకరాలు ఉంది. ఈ ఏడాది 310 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. క్షేత్రంలో విత్తనశుద్ధి యంత్రాలు (ప్రాసెసింగ్ యూనిట్), ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

పాలనాధికారి ప్రత్యేక శ్రద్ధ

జిల్లా పాలనాధికారి సత్యనారాయణ విత్తనక్షేత్రం అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టేందుకు జిల్లా, క్షేత్రం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీనిని ఇప్పటి వరకు 5 సార్లు సందర్శించి అధికారులను ప్రోత్సహిస్తున్నారు. క్షేత్రంలో కబ్జాలో ఉన్న 834 సర్వే నెంబర్‌లోని భూములను గుర్తించి ట్రెంచ్‌కట్ చేయించారు. ప్రత్యేక నిధులతో భూ అభివృద్ధి పనులు చేయించారు. అలాగే ఇందులో వేసిన కంది పంటను ఇటీవల పాలనాధికారి స్వయంగా వచ్చి సందర్శించారు.



నాట్లు వేస్తున్న కూలీలు

పచ్చని ప్రేమికుడు



మొక్కల పెంపకంపై ఆర్డీవో ఆసక్తి..

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయలు అంటే గుర్తొచ్చేది శిథిల భవనాలు.. ఎటు చూసినా పేరుకుపోయిన ఫైళ్లు, దుమ్ము కొట్టుకుపోయిన గదులు ఉంటాయనే భావన అందరిలో ఉంది. అయితే ఒక ప్రభుత్వాధికారి కృషితో ప్రభుత్వ కార్యాలయాలు పచ్చదనంతో ఆహ్లాదకరంగా తయారవుతున్నాయి. ఆయనే ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ కార్యాలయాలు హరిత వనాలుగా మారతాయి. భవిష్యత్తు తరాలకు పచ్చని చెట్లను బహుమతిగా ఇచ్చేందుకు.. ఆరోగ్య కరమైన వాతవరణంలో సేవలు కల్పించేందుకు ఈ పచ్చదనం ప్రేమికుడు 2003 నుంచి మొక్కల పెంపకంపై దృష్టి సారించారు. తన జ్ఞాపకాలు తను నాటి పెంచిన మొక్కల్లో ఉండాలని ఆయన వన ప్రేమికుడిగా మారారు. 2003లో ఎల్లారెడ్డి తహసీల్దారు కార్యాలయంలో ప్రారంభించిన ఈ హరితహారం యజ్ఞాన్ని ఇప్పటికీ మరువలేదు. కార్యాలయాల ఆవరణలోకి ప్రవేశించగానే ప్రకృతి ప్రేమికులైన అధికారులు ఉండటం వల్ల అక్కడ పచ్చదనం అందరికీ ఆహ్లాదం పంచుతుంది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, అదే మన ఆరోగ్యానికి శ్రీరామ రక్ష. అంతే కాక మనిషిలో ఉత్తేజాన్ని పెంచి పనిలో ఆనందాన్ని ఆస్వాదించేలా చేస్తాయి. అందుకు తార్కాణంగా నిలుస్తున్నారు ఆర్డీవో వీరన్నగారి దేవేందర్‌రెడ్డి. అక్కడ పచ్చని చెట్లు పచ్చదనంతో పలకరిస్తాయి. వాటి సంరక్షణకు ఉదయం, సాయంత్రం నీరు పెట్టడంతో పాటు వాటి ఆలన పాలన చూసేందుకు రెండు గంటల సమయాన్ని వెచ్చించి పచ్చదనం ప్రేమికులుగా మారుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

2003 నుంచి ...

2003వ సంవత్సరంలో ఎల్లారెడ్డి తహసీల్దారుగా వచ్చారు. నాటి నుంచి ఆ కార్యాలయంలో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటడంతో పాటు ప్రతి రోజు వాటి ఆలనా పాలన చూస్తూ మొక్కలను సంరక్షించేవారు. అవి నేడు వనాలుగా మారాయి. గండిమాసానిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో సైతం విద్యార్థులతో కలసి మొక్కలు నాటించారు. విద్యార్థులకు పచ్చదనంపై అవగాహన కల్పించారు. అక్కడి మొక్కలు సైతం నేడు వృక్షాలుగా మారాయి. 2006లో బోధన్ తహసీల్దారుగా వెళ్లారు. అక్కడ సైతం కార్యాలయ ఆవరణలో మొక్కలను పెంచారు. కార్యాలయాన్ని పచ్చగా మార్చారు. నాగర్‌కర్నూల్‌లో సైతం దీనిపై దృష్టి సారించారు. 2016లో ఎల్లారెడ్డి ఆర్డీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఆ సమయంలో ఇక్కడ ఉన్న కార్యాలయంలో ఒక్క మొక్క లేదు. దీంతో ఆయన కార్యాలయం ఆవరణలో బాదం, కొబ్బరి, కరివేపాకు, ములగ, ఇతర పండ్ల మొక్కలను నాటారు. వాటికి కంచెను ఏర్పాటు చేసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం మొక్కల సంరక్షణ బాధ్యతలు చేపడుతున్నారు. ఇతర కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో సైతం మొక్కలు నాటేలా అధికారులను, విద్యార్థులను, ఉపాధ్యాయులను చైతన్యం చేస్తున్నారు. హరితహారం విజయవంతానికి కృషి చేస్తున్నారు.



మొక్కను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

మొక్కలతో ఆహ్లాదం.. ఆరోగ్యం: ఆర్డీవో దేవేందర్‌రెడ్డి

ప్రభుత్వ కార్యాలయాల్లో పచ్చని మొక్కలు పెంచితే ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం దొరుకుతుంది. పచ్చని చెట్లను చూస్తే పనిచేసే సమయం తెలియదు. చెట్ల పెంపకం కోసం నేను ప్రతి రోజు రెండు గంటల పాటు అదనంగా పనిచేస్తాను. 2003 నుంచి మొక్కలను నాటడం వాటిని సంరక్షించడం చేస్తున్నాను. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. వాటిని సంరక్షించాలి. అప్పుడే హరిత తెలంగాణ ఏర్పడుతుంది



తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఏపుగా పెరిగిన మొక్కలు

ప్రస్తుత రోజుల్లో అందరూ పని చేస్తేనే కుటుంబ అవసరాలు తీరతాయి. అయితే అందులో అందరూ బయటకు వెళ్లి పని చేసే అవకాశం ఉండదు. ఇటువంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇంటి వద్ద పనులు చేసుకుంటూనే, పూల సాగుతో ప్రత్యామ్నాయ ఉపాధి పొందుతూ ఇతరులకు ఆదర్శంగా ఉంటున్నారు వండ్రికల్ గ్రామస్థులు. ఇంటి ఆవరణలో ఉన్న కొద్దిపాటి స్థలంలోనే కనకాంబరాల పూల మొక్కలను పెంచుతూ ఉపాధి పొందుతున్నారు ఆ గ్రామ మహిళలు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద పూల మొక్కలతో పాటు కూరగాయలు, ఇతర మొక్కలను పెంచడంతో గ్రామంలో పచ్చదనం కనబడుతోంది. మురుగు నీటి నిర్వహణ, మొక్కల పెంపకం వంటి వాటిలో ప్రత్యేకతను సాధించుకొన్న ఈ గ్రామంపై కథనం...

పూల సాగు.. ఉపాధి బాగు

☛ ఇంటి ఆవరణలో తోటల పెంపకం
☛ ఆర్థికాభివృద్ధి సాధనలో మహిళలు
☛ ఇతరులకు ఆదర్శంగా గ్రామీణులు



కనకాంబరాల సాగు

గాంధారి, న్యూస్‌టుడే

గ్రామంలోని మహిళలు గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి ఆవరణలోనే కనకాంబరాల మొక్కలను పెంచుతారు. ప్రతి సంవత్సరం సెప్టెంబరు నుంచి మే నెల వరకు అధిక మొత్తంలో గ్రామంలో పూలను సాగు చేస్తారు. ఇంటి ఆవరణలోనే పూల సాగు ఉండటంతో మహిళలు ఖాళీ సమయంలో మొక్కల సంరక్షణ చేస్తూ పూలను తీసి మార్కెట్‌కు తరలించి ఆదాయం పొందుతున్నారు. పూల మొక్కల పెంపకానికి సంబంధించి పెట్టుబడి ఖర్చు తక్కువ ఉండటంతో గ్రామంలో అధిక సంఖ్యలో మహిళలు తమ ఇంటి ఆవరణలో ఉన్న కొద్ది పాటి స్థలంలోనే పూల సాగును చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మహిళలు వీటిని సాగు చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

ఉపాధి లభిస్తోంది



ఆశమ్మ, గ్రామస్థురాలు

గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా పూలను సాగు చేస్తున్నాం. పూల సాగుతో ఆదాయం వస్తుండటంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వీటిని పెంచుతున్నారు. వీటి అమ్మకంతో పాటు, వాటిని అల్లిస్తే అదనంగా డబ్బులు సైతం వస్తుండటంతో ఇంటి వద్దే మంచి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వం తరపున ఇతర పూల సాగుకు రాయితీ పథకాలు అందిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

అదనపు ఆదాయం

ఇంటి ఆవరణలో పెంచే పూల మొక్కల సాగుతో మహిళలకు ఉపాధి లభిస్తుంది. గ్రామంలో ఇతర పనులను చేసుకుంటేనే పూల మొక్కలను సాగు చేయడంతో అదనపు ఆదాయం వస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సీజన్‌లో ప్రతి నెల మూడు వేల నుంచి ఐదు వేల రూపాయల వరకు పూల ద్వారా ఆదాయం వస్తుంది. వ్యవసాయ పనులతో పాటు పూలను సాగు చేయడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. గ్రామంలో కొందరయితే పూల సాగునే ప్రధాన ఆదాయ వనరుగా చేసుకొని వాటి సాగుకు కృషి చేస్తున్నారు.

ఆదాయ వనరుగా: జ్యోతి, గ్రామస్థురాలు



కనకాంబరాల సాగు ఆదాయ వనరుగా ఉంది. ఇంటి వద్ద ఖాళీ సమయంలో కొద్దిసేపు మొక్కల కోసం పని చేస్తే సరిపోతుంది. పూలు అవసరమున్న వారు నేరుగా ఇంటికి వచ్చి తీసుకువెళ్తుండటంతో మార్కెట్‌కు వెళ్లే ఇబ్బందులు కూడా ఉండటం లేదు. పూల సాగు గ్రామంలో చాలా మందికి అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతోంది.

ప్రత్యేక గుర్తింపు

కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌లో వండ్రికల్ గ్రామానికి కనకాంబరాల సాగులో ప్రత్యేక స్థానం ఉంది. గ్రామంలో సాగవుతున్న పూలను కొందరు కామారెడ్డికి తరలించి అమ్ముకుంటూ ఆదాయం పొందుతున్నారు. పెళ్లి, ఇతర శుభకార్యక్రమాలకు పూలు అవసరమున్న వారు నేరుగా గ్రామానికి వచ్చి పూలను తీసుకువెళ్తారు. దీంతో ఇంటి వద్ద ఉన్న మహిళలు మార్కెట్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే పూలను అమ్ముకుంటు ఉపాధి పొందుతున్నారు.

అంతటా పచ్చదనం....

గ్రామంలో చాలా సంవత్సరాల నుంచి మొక్కలను పెంచడంతో అంతటా పచ్చదనం కనిపిస్తోంది. ఇక్కడ ప్రతి ఇంటి వద్ద వివిధ రకాల మొక్కలను పెంచడంతో ఎక్కడ చూసినా పెద్దపెద్ద వృక్షాలతో నిండుగా ఉంటోంది. కొబ్బరి, వేప, బాదం వంటి మొక్కలు అధిక సంఖ్యలో కనబడతాయి. ఇంటి ముందు చెట్లు ఉండటంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. మొక్కల సంరక్షణలోనే వండ్రికల్ గ్రామం ప్రత్యేకంగా ఉంది.

వృథా నీటితో...

గ్రామంలో చాలా మంది ఇంటి వెనుక కూరగాయలతోటలను సైతం ఏర్పాటు చేసుకున్నారు. పూలతో పాటు, వీటిని సాగు చేస్తుండటంతో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయాలను అందుబాటులో ఉంచుకోవడంతో కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా పోయింది. నీటిని వృథా చేయకుండా ఇంట్లో వాడిన నీటిని తోటలకు మళ్లించి మొక్కల సంరక్షణకు నీటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.



ఇంటి ఆవరణలో పూల మొక్కలు

మొక్కల సంరక్షణలో..

రాజు, ఉప సర్పంచి

గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. సంవత్సరాలుగా ఇక్కడ ప్రతి ఇంటి వద్ద మొక్కలు పెంచడంతో ప్రస్తుతం చెట్లు ఏపుగా పెరిగి గ్రామం అంతటా పచ్చదనం కనిపిస్తుంది. వేసవిలో సైతం మొక్కల వల్ల ఆహ్లాదకరమైన వాతవరణం ఉంటుంది. గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి కోసం పూల సాగు చేస్తున్నారు.

పథకం.. ప్రయోజనం

న్యూస్‌టుడే, భీమ్‌గల్


కేంద్ర ప్రభుత్వం సామాన్యునికి వెన్నుదన్నుగా నిలవడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా ఆయా పథకాలు అమలవుతున్నాయి. ఇందులో బీమా ఆర్థిక ప్రయోజనాలు కలిగించేవి కొన్ని ఉన్నాయి. అతి తక్కువ ప్రీమియం చెల్లిస్తే చాలు.. సభ్యుడు మృతి చెందినా... వైకల్యం ఏర్పడినా ఆ కుటుంబాలకు ఆర్థిక అండ ఉండేలా పథకాలు కొనసాగుతున్నాయి. ఇక కొన్ని పథకాలకు సంబంధించి సభ్యులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వాలే చెల్లిస్తున్నాయి. కుటుంబాలు, వ్యక్తుల కోసం అనేక రకాల పథకాలున్నాయి. అంతే కాకుండా ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు కలిగించే పథకాలు సైతం అమల్లో ఉన్నాయి. ఆయా పథకాలపై ప్రచారం కొరవడడంతో చాలా మంది సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో కొన్నింటి వివరాలు... పథకాల్లో చేరాల్సిన విధానం... తద్వారా కలిగే లబ్ధి తదితర అంశాలపై 'న్యూస్ టుడే' ప్రత్యేక కథనం...



- తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా
- అవగాహన పెంచుకుంటే అందరికీ ఆసరా

ఆమ్ ఆద్మీ

ఆమ్ ఆద్మీ బీమా యోజన ప్రత్యేకంగా పేద కుటుంబాల కోసం రూపొందించి అమలు చేస్తున్న సామూహిక బీమా పథకం. బీపీఎల్ వర్గానికి చెందిన 18నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సున్న వారై ఉంటే వారి కుటుంబం ఈ పథకంలో చేరేందుకు అర్హత పొందుతుంది. ప్రతీ సంవత్సరం ప్రతీ వ్యక్తి తరపున రూ. 200 ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే సమానంగా చెల్లిస్తాయి. సభ్యులు ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. అయితే అసంఘటిత, వృత్తి సంబంధిత, గ్రూపులు, నోడల్ ఏజెన్సీ, ఎన్జీవోలను ఈ పథకంలో చేరేందుకు సంప్రదించవచ్చు. డీఆర్‌డీఓ, ఎంపీడీవోలతో పాటు వారి సిబ్బంది వద్ద ఈ పథకంలో చేరడానికి దరఖాస్తు ఫారాలు పొందవచ్చు. దరఖాస్తుదారులు రేషన్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పాఠశాల ధ్రువపత్రం, ఓటరుకార్డు, ప్రభుత్వ విభాగం ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు, ఆధారు కార్డు జత చేసిన దరఖాస్తులను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది.



ఏఏబీవై ప్రయోజనాలు

ఏఏబీవైలో సభ్యుడైన వ్యక్తి సహజ మరణం పొందితే రూ. 30వేలు, ప్రమాదంలో మరణిస్తే లేదా శాశ్వత అంగవైకల్యం ఏర్పడినా రూ. 75వేల బీమా చెల్లిస్తారు. పాక్షిక, తాత్కాలిక అంగవైకల్యం ఏర్పడితే రూ. 37,500 చెల్లిస్తారు. కుటుంబంలో 9నుంచి 12 తరగతులు చదివే విద్యార్థులకు నెలకు రూ. 300ల చొప్పున ఉపకార వేతనాలు చెల్లిస్తారు.

కుటుంబానికి అండగా (ఎన్‌ఎఫ్‌బీఎస్)

నిరుపేద కుటుంబానికి ప్రాథమికంగా ఆదాయం సంపాదించే వారైన స్త్రీ లేదా పురుషుడు మరణిస్తే ఆ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం(ఎన్‌ఎఫ్‌బీఎస్) కింద పరిహారం పొందే అవకాశం ఉంటుంది. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ గ్రామీణ మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్నారు. అర్హులైన వారు సంబంధిత ఎంపీడీవోలు, తహసీల్దార్ల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా అధికారులే స్వయంగా సంబంధిత కుటుంబాలకు పరిహారం కోసం సిఫారసు చేయవచ్చు..

అర్హతలు

మృతి చెందిన వ్యక్తి ఆదాయం కుటుంబానికి ప్రధాన వనరుగా ఉండాలి. మరణించిన వ్యక్తి వయస్సు 18నుంచి 60 ఏళ్ల లోపు ఉండి, ఆ కుటుంబం దారిద్ర్య రేఖకు దిగువన ఉండాలి. రూ. 20 వేల పరిహారం ఎన్‌ఎఫ్‌బీఎస్ ద్వారా ఒకే సారి పొందేందుకు అవకాశం ఉంది. ఈ పథకంలో లబ్ధి పొందిన వారికి ఇతర బీమా పథకాల కింద ప్రయోజనాలు పొందేందుకు అవకాశం లేదు. మరణించిన తర్వాత ఎలాంటి పరిహారం పొందలేని కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తించేలా చేస్తారు.

ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి

ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజనను కేంద్ర ప్రభుత్వం 9-05-2015సంవత్సరంలో ప్రారంభించింది. ఈ పథకంలో చేరడానికి 18ఏళ్ల నుంచి 50ఏళ్ల మధ్య వయస్కులు అర్హులు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబం ఈ పథకం ద్వారా నగదు పొందే అవకాశం ఉంది. పథకంలో చేరడానికి సభ్యులకు బ్యాంకు, పోస్టాఫీసులో ఖాతా కలిగి ఉండాలి. ఒక ఖాతా ద్వారా మాత్రమే లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. సభ్యుడు ప్రతీ ఏటా రూ. 330 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం చెల్లింపులు మధ్యలో ఆగితే తదుపరి సంవత్సరంలో మళ్లీ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. సభ్యులుగా ఉన్న వారు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2లక్షల బీమా మొత్తంగా చెల్లిస్తారు.



రాష్ట్రీయ స్వస్త

రాష్ట్రీయ స్వస్త బీమా యోజన పథకం(ఆర్‌ఎస్‌బీవై) బీపీఎల్ కుటుంబాలతో పాటు 11 రకాల ఇతర వర్గాల వారి కోసం రూపొందించిన పథకం. భవన నిర్మాణ కార్మికులు, లైసెన్సు లేని రైల్వే పోర్టర్లు, వీధి వ్యాపారులు, ఈజీఎస్ కూలీలు, బీడీ కార్మికులు, ఇళ్లల్లో పని చేసే, పారిశుద్ధ్య, రిక్షా కార్మికులు, చెత్తను పోగు చేసే వారు, ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల ఆరోగ్య బీమా కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరినప్పుడు నగదు రహిత స్మార్ట్‌కార్డు ఆధారంగా సేవలు పొందవచ్చు.

సురక్ష

ప్రమాదం వల్ల అంగవైకల్యం లేదా మరణం సంభవిస్తే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు.. ఈ పథకాన్ని భారత ప్రభుత్వం 9-05-2015లో ప్రవేశపెట్టింది. బ్యాంకు, లేదా పోస్టాఫీసులో ఖాతా ఉండి 18నుంచి 70ఏళ్ల వయస్సు కలిగిన వారు లబ్ధి పొందడానికి అర్హులు. ఒక వ్యక్తికి అనేక ఖాతాలు కలిగి ఉన్నప్పటికి ఒక ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. ఈ పథకం కోసం సభ్యుడు ఏటా రూ. 12 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. సభ్యుడు మరణిస్తే నామినీకి రూ. 2 లక్షల బీమా మొత్తంగా అందుతుంది. ఒక వేళ ప్రమాదవశాత్తు రెండు కళ్లు, కాళ్లు, చేతులు ఉపయోగించలేని విధంగా కోల్పోతే రూ. 2లక్షలు అందుతాయి. ఒక కంటి చూపు కోల్పోవడం, ఒక కాలు, చేయి ఉపయోగించలేని విధంగా కోల్పోతే రూ. లక్ష బీమా మొత్తం చెల్లిస్తారు.



మహిళలు ప్రసవించిన సమయంలో ఖర్చులు సహా రూ. 30వేల వరకు సహాయం అందిస్తారు. రవాణా ఖర్చుల కోసం అదనంగా రూ.వేయి వరకు పొందే అవకాశం ఉంది. భార్య, భర్తలు, కుటుంబంపై ఆధారపడిన మరో ముగ్గురు వ్యక్తులు మొత్తం ఐదుగురికి ఈ పథకం వర్తిస్తుంది.

అటల్ జీ పింఛన్



అటల్‌జీ పెన్షన్ యోజన పథకం(ఏపీవై) అసంఘటిత రంగ కార్మికులకు తొలి ప్రాధాన్యం ఇచ్చే పింఛన్ పథకం. ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్నారు. ఈ పథకంలో చేరడానికి బ్యాంకులు, పోస్టాఫీసుల్లో సంప్రదించాల్సి ఉంటుంది. 18 నుంచి 40ఏళ్ల వయస్సు కలిగిన వారై ఉండాలి. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ఖాతా కలిగి ఉండి అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులు ఎవరైనా ఈ పథకంలో చేరవచ్చు. పథకంలో చేరడానికి ఖాతా ప్రారంభించే బ్యాంకు, పోస్టాఫీసుల్లో సంసిద్ధత తెలియజేస్తూ రిజిస్ట్రేషన్ పత్రం పూర్తి చేసి అధికారులకు అందజేయాలి. నెలసరి వాయిదాలు చెల్లించేందుకు ఖాతాలో సరిపడా నగదును ఉంచుకోవాలి. ప్రీమియం దరఖాస్తు దారుడి వయస్సును బట్టి నిర్ధారిస్తారు. పథకంలో ప్రీమియం అతి తక్కువగా రూ. 42నుంచి ప్రారంభమవుతుంది. వయస్సు పెరిగే కొద్ది చెల్లించే ప్రీమియం పెరుగుతుంది. అత్యధికంగా మూడు నెలలకు రూ. 210చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం మూడు, ఆరు నెలలకోసారి ముందస్తు ఒప్పందం ప్రకారం దరఖాస్తు దారుడి ఖాతా నుంచి మినహాయించుకుంటారు. దరఖాస్తు దారులు చెల్లించిన మొత్తం, బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా జమైన మొత్తం ఆధారంగా పెన్షన్ కేటగిరీలు నిర్ణయిస్తారు. నెలనెలా రూ., వేయి, రూ. 2వేలు, రూ. 3వేలు, రూ. 4వేలు, రూ. 5వేల చొప్పున 60ఏళ్లు నిండిన నాటి నుంచి చెల్లిస్తారు.

ప్రాజెక్టులకు జలకళ

నిజాంసాగర్, న్యూస్‌టుడే: నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగంలో ఉన్న పోచారం ప్రాజెక్టు పొంగిపోర్లుతుండటంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. బుధవారం సాయంత్రం ప్రాజెక్టులోకి 2797 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో, ప్రస్తుతం 1386.50 అడుగులతో 2.79 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు డీఈ దత్తాత్రి తెలిపారు. సింగీతం ప్రాజెక్టులో 224 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ప్రవహిస్తుండటంతో అంతే స్థాయిలో నిజాంసాగర్ ప్రధాన కాలువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 416.50 మీటర్ల నీరు ఉంది.

పోచంపాడ్, (మెండోరా) : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం రోజురోజుకు పెరుగుతున్నట్లు ప్రాజెక్టు డీఈ జగదీష్ తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 30 వేల క్యూసెక్కుల వరకు వరద నీరు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా బుధవారం సాయంత్రానికి 1072.30 అడుగులు ఉందన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వ 33.763 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు. గతేడాది ఇదే రోజు ప్రాజెక్టులో నీటిమట్టం 1073.10 అడుగులు(35.465 టీఎంసీలు) ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 24.90 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని వెల్లడించారు.

నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. ప్రాజెక్టు ఎగువప్రాంతం నుంచి 1019 క్యూసెక్కుల వరదనీరు ఇందులోకి వస్తుండగా ప్రాజెక్టుపై నుంచి 742 క్యూసెక్కుల వరదనీరు నిజాంసాగర్‌లోకి వెళ్తున్నట్లు నీటిపారుదలశాఖ ఏఈ కేశవరెడ్డి తెలిపారు. ఇక్కడ పూర్తిస్థాయినీటి మట్టం1.82 టీఎంసీలు పూర్తి స్థాయిలో నిండిందన్నారు. 742 క్యూసెక్కులు ప్రాజెక్టుపై నుంచి దిగువకు వెళ్తుండగా మరో 277 క్యూసెక్కుల నీరు ప్రధాన కాలువ నుంచి ఆయకట్టు పంటలకు వదిలినట్లు ఆయన చెప్పారు. గత 48 గంటల నుంచి ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఒకే స్థాయిలో ఉన్నట్లు ఆయన చెప్పారు.



నిజాంసాగర్‌లో పెరుగుతున్న నీటి మట్టం



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాశయంలో నీటిమట్టం



పోచారం ప్రాజెక్టు



జక్రాన్‌పల్లిలో మినీ స్టేడియం గదుల నిర్మాణం



బాన్సువాడలో నత్తనడకన సాగుతున్న పనులు

మైదానం ఉదాసీనం



◆ రెండు జిల్లాల్లో పూర్తికాని 9 మినీ స్టేడియాల నిర్మాణం

◆ ఏళ్ల తరబడి కొనసాగుతున్న పనులు

◆ మరుగునపడుతున్న గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ

న్యూస్‌టుడే, ధర్పల్లి

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల క్రీడాకారులు నలుగురైదుగురు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు ఎంతో పేరు తీసుకొస్తున్నారు. పదుల సంఖ్యలో రాణించే వారున్నా వారికి సాధన చేయడానికి సరైన మైదానాలు లేకపోవడంతో గ్రామాల్లోని ఇరుకైన స్థలాల్లో, ఎండిన చెరువుల్లో సాధన చేస్తూ సత్తా మేరకు రాణించ లేకపోతున్నారు. ఈ క్రమంలో గ్రామీణం నుంచి క్రీడాకారులను వెలికితీసేందుకు మినీ స్టేడియాలను(చిన్న మైదానాలు) మంజూరు చేసింది. ఏళ్లు గడుస్తున్నా వాటి నిర్మాణాలు మాత్రం పూర్తి కావడం లేదు. కొన్ని చోట్ల స్థలం ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు.

తొమ్మిదిలో ఒకట్రెండు మాత్రమే..

ప్రతి మండలానికి ఒక మైదానం ఉంటే గ్రామీణ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించిన అప్పటి ప్రభుత్వం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు 2015-16లో మొదటి విడతగా తొమ్మిది మైదానాలు మంజూరు చేసింది. వీటిని అన్ని సౌకర్యాలతో నిర్మించడానికి ప్రభుత్వం సుమారు రూ.28 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో చాలా ప్రాంతాల్లో స్థలాల సేకరణకే పరిమితం కాగా ఒకట్రెండు చోట్ల మాత్రమే నత్తనడకన పనులు జరుగుతున్నాయి. తొమ్మిది మైదానాల్లో ఒక్క బోధన్‌లో మాత్రం నిర్మాణ పనులు దాదాపు పూర్తి కాగా.. జక్రాన్‌పల్లిలో గదుల నిర్మాణం పూర్తయి రంగులు అద్దడం, ఫీల్డ్ బాగు చేయడం వంటి పనులు మిగిలి ఉన్నాయి. కమ్మర్‌పల్లి, డిచ్‌పల్లి, తాడ్వాయి మండల కేంద్రాల్లో స్థల సేకరణ పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. బిచ్కుంద, దోమకొండలో ఇంకా స్థల సేకరణకే పరిమితమైంది. ఇవి పూర్తయి అందుబాటులోకి ఎప్పుడొస్తాయా అని క్రీడాకారులు ఎదురుచూస్తున్నారు.

తొందర్లోనే అందుబాటులోకి

ఇప్పటికే బోధన్‌లో స్టేడియం పనులు పూర్తయ్యాయి. జక్రాన్‌పల్లిలో పనులు కొనసాగుతున్నాయి. మిగతా మండలాల్లో స్థలాల సేకరణ పూర్తయింది. తొందర్లోనే అన్ని మైదానాలు అందుబాటులోకి తెస్తాం. **- ముత్తెన్న, జిల్లా యువజన క్రీడల అధికారి**

నిర్మాణ ప్రాంతం	మంజూరైన నిధులు (రూ. కోట్లలో)	ప్రస్తుత పరిస్థితి
నూతన గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం, నిజామాబాద్	8.10	లేఅవుట్ ప్లాన్ తయారీ దశ
కమ్మర్‌పల్లి	2.50	స్థల సేకరణ పూర్తయింది
బిచ్కుంద	2.65	స్థల సేకరణ దశలో ఉంది
బాన్సువాడ	2.65	15 శాతం పనులు పూర్తయ్యాయి
దోమకొండ	2.65	స్థల సేకరణ దశ
తాడ్వాయి	2.65	స్థల సేకరణ పూర్తయింది
డిచ్‌పల్లి	2.65	అంచనాలు రూపొందించే దశలో ఉంది
జక్రాన్‌పల్లి	2.10	50 శాతం పనులు పూర్తయ్యాయి
బోధన్	2.10	90 శాతం పూర్తయ్యాయి

మండలానికి మంజూరు చేయాలి



మా ధర్పల్లి మండలంలో ఆటలు సాధన చేయడానికి సరైన మైదానం లేదు. స్థానిక పాఠశాల ఆవరణను ఉపయోగించుకుంటున్నాం. మండలంలో చాలా గ్రామాల్లో ఎండిన చెరువుల్లో ఆడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా మండలానికి మినీస్టేడియం నిర్మించాలని కోరుతున్నాం.

- సులేమాన్, జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు, ధర్పల్లి

ఎంతో ఇబ్బందిగా ఉంది



వాలీబాల్ ఆటను సాధన చేయడానికి మాకు సరైన ఆట స్థలం లేకపోవడంతో స్థానిక పాఠశాలలో ఇరుకైన మైదానంలో సాధన చేస్తున్నాం. అన్ని సౌకర్యాలున్న మైదానం ఉంటే మరింత సాధన చేసి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా కృషి చేస్తాను. అధికారులు స్పందించి మా మండలంలో తొందరగా మినీ స్టేడియం పనులు పూర్తి చేయించాలి. **- సాయిరాం, జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు, కలిగోట్**

పారామెడికల్ పరీక్షల ఫలితాల్లో జాప్యం

4 నెలల నుంచి నిరీక్షణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో పారామెడికల్ కోర్సుల పరీక్ష ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. మే నెలలో పరీక్షలు రాయగా ఇప్పటి వరకు ఫలితాలు వెల్లడి కాలేదు. నాలుగు నెలలుగా ఫలితాల కోసం విద్యార్థులు నిరీక్షించాల్సి వస్తోంది. కొత్త జిల్లాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ప్రయోగ పరీక్షలు నిర్వహించడంలో ఆలస్యం జరిగిందని పారా మెడికల్ బోర్డు అధికారులు చెబుతున్నారు. మరోవైపు సప్లిమెంటరీ పరీక్షల సమయం ఆసన్నమవుతోంది. వార్షిక ఫలితాలను త్వరగా ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

నేడు ఆలయ కమిటీల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాల నూతన కార్యవర్గాలు ఈ నెల 31న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కార్యనిర్వాహణాధికారి ప్రభు తెలిపారు. మాచారెడ్డిచౌరస్తాలోని వీరహనుమాన్ ఆలయం, చుక్కాపూర్ గ్రామ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీలు ప్రమాణ స్వీకారం చేయనున్నాయని చెప్పారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఆయన వివరించారు.



కామారెడ్డిలో ఉట్టి కొడుతున్న మంజీర కళాశాల యువకుడు, ఉత్సాహపరుస్తున్న విద్యార్థులు

ఘనంగా శోభాయాత్ర

కామారెడ్డి పట్టణం, కామారెడ్డి సాంస్కృతికం- న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ఆయా కళాశాలల్లో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల విద్యార్థులు రథంపై వినాయడి విగ్రహాన్ని ఉంచి ర్యాలీగా ముందుకు కదిలారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలాజీరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కామారెడ్డి మంజీర కళాశాల విద్యార్థులు శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ట్రాక్టర్‌పై గణపతి విగ్రహం పెట్టి వివిధ రకాల పూలు, ఆకులతో చక్కగా అలంకరించారు. రథం ఎదుట ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇరువైపులా నుంచి యువకులపై నీళ్లు పోశారు. విద్యార్థినులు నృత్యాలు చేశారు.



విద్యార్థుల నృత్యాలు

డీసీఈబీని ఏర్పాటుచేసిన విద్యాశాఖ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ డీసీఈబీ(డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు)ను ఏర్పాటు చేసింది. డీసీఈబీ సెక్రటరీగా బలరాం, అసిస్టెంటు కమిషనర్ ఎగ్జామినేషన్‌గా లింగం, నోడల్ అధికారిగా మనోహర్‌ను నియమించారు. ఈ ముగ్గురు తమ విధులను నిర్వహించుకుంటూనే అదనపు బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారి మదన్‌మోహన్ పేర్కొన్నారు.

గ్రంథాలయాల సెస్సు వసూలు చేయాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రంథాలయలకు బకాయి పడిన సెస్సును వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి నర్సింలు సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెస్సు బకాయి ఉన్న పంచాయతీలకు, పురపాలక సంఘానికి తాఖీదులు జారీ చేయాలన్నారు. నిర్వహణలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి నర్సింలు

Junior Inter STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.


ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్‌ బుజ్జీ!

జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
- గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకనులో ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్‌ అవిన్‌. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్‌ లాడెర్‌డేల్‌.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్‌ టెలివిజన్‌ నెట్‌వర్క్‌'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్‌ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్‌... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టేడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్‌ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్‌ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్‌-డాగ్‌ వజ్‌ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్‌' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్‌ టీవీ, అమెజాన్‌ ఫైర్‌ టీవీ స్టిక్‌, సామ్‌సంగ్‌ స్మార్ట్‌ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్‌

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

- మా.శ్రీ. రాజు, పాల్వంచ

చిలిపి ప్రశ్న


తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


- ఆర్‌. శ్యామల, హైదరాబాద్‌

కవలలేరి?

a


b


c



d


సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?




ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?



హరికేన్‌, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?



ప్రశ్న: హరికేన్‌, టైఫూన్‌, సైక్లోన్‌, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
- టి. రజని, దేవరపల్లి

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరీత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్‌. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్‌, వరంగల్‌; ఎడిటర్‌, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: రాయగలరా: 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season కవలలేరి: a, c చిలిపిప్రశ్న: అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు: [సమాధానం చిత్రం]

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్‌, అబ్దుల్లాపూర్‌మెట్‌ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పథకాలపై ఎంపీ సమీక్ష

డిచ్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: డిచ్‌పల్లి మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును నిజామాబాద్ ఎంపీ కవిత సమీక్షించారు. బుధవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వాలు తీసుకురాని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నందున, అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ, గ్రామీణ నీటిపారుదలశాఖ, విద్య, ఆరోగ్య, వ్యవసాయం, విద్యుత్తు, స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, ఐకేపీ, ఉపాధి శాఖలను సమీక్షించారు. అనంతరం హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎంపీడీవో సురేందర్‌ను ఎంపీ అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో సురేందర్‌ను అభినందిస్తున్న ఎంపీ కవిత

టీ మాస్ సభను విజయవంతం చేయాలి

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే : కామారెడ్డి జిల్లా కేంద్రం పార్శి రాములు కల్యాణ మండపంలో సెప్టెంబరు 10న టీ మాస్ సభ ఉంటుందని జిల్లా కన్వీనర్ మోతీరాం నాయక్ తెలిపారు. రాష్ట్రంలో 286 సంఘాలతో టీమాస్ ఫోరం ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సభకు ప్రజాగాయకుడు గద్దర్, విమలక్క, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని పేర్కొన్నారు. దళిత, గిరిజన, కార్మిక, రైతు సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా:** పాడుతా తీయగా... (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD)

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

తెలంగాణలో ఖరీఫ్‌లో పత్తిని ప్రధాన పంటగా లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. జూన్ మొదటి పక్షం నుంచే ఈ పంటను విత్తుకున్నారు. ప్రస్తుతం పైరు పలు దశల్లో ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో పత్తి పైరుపై తొలి దశలో ఆశించేచీడపీడలతో నష్టం ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణ, ఎరువుల వాడకం వివరాలను నిర్మల్ జిల్లా భైంసా వ్యవసాయ సహాయ సంచాలకుడు అమరేశ్‌కుమార్ వివరించారు.

★ ఇటీవలి వర్షాలకు నేలలో తేమ పెరిగి, మొక్కలు వడలిపోతున్నాయి. నల్లరేగడి భూముల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీనిని అధిగమించేందుకు తోటలో వర్షపు నీరు నిల్వకుండా చూడాలి. ఒక లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ గాని, 2 గ్రాములు రిడోమిల్ గాని కలిపి మొక్కల వేర్లు తడిచేలా మొదళ్ల వద్ద పిచికారి చేయాలి.

రసంపీల్చే పురుగులు..

★ చేలో పేనుబంక ఆశించిన మొక్కలు 10-20 శాతం, పచ్చదోమలు ఆకుకు 2, తెల్లదోమలు 20, తామర పురుగులు ఆకుకు 10 ఉంటే పంటకు అధికంగా నష్టం వాటిల్లుతుంది. తొలి దశలో రసంపీల్చే పురుగుల వల్ల అధికంగా నష్టం వాటిల్లుతుంది. అలాంటి పైర్లకు కాండం పూత అవసరం. పైరు 20, 40, 60 రోజులకు కాండం పూత ఆచరించాలి. ఒక పాలు మోనోక్రొటోఫాస్ లేదా మిథైల్ డెమటాన్, నాలుగు పాళ్లు నీరు లేదా ఒక పాలు ఇమిడాక్లోప్రిడ్ 200 ఎస్.ఎల్, 20 పాళ్లు నీరు కలిపిన ద్రావణాన్ని మొక్కల లేత కాండంపై పూత పూయాలి. అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రొటోఫాస్ 1.5 మి.లీ. లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. లీటరు నీటికి వంతున కలిపి పిచికారి చేయాలి.



మొక్క కాండంపై పిండినల్లులు

★ పిండి పురుగులు లేత ఆకులు, కొమ్మల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఇవి ఆకులపై విసర్జించిన పదార్థంపై మసి తెగులు వ్యాపించి మొక్కలు వడలిపోతాయి. ఈ పురుగుల నివారణకు గట్లపైన, అడవి బెండ, పార్థీనియం, చిలుకముక్కుఆకు వంటి కలుపు మొక్కలను తొలగించాలి. పిండి పురుగులు ఆశించిన మొక్కలను నాశనం చేయాలి. పురుగుల విసర్జితాలపై నల్ల చీమలు ఆశిస్తాయి. చీమల ఉనికి ఆధారంగా పిండి పురుగులు ఆశించినట్లు సులభంగా గుర్తించవచ్చు. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మిథైల్ పెరాథియన్ 2 మి.లీ. లేదా ట్రయిజోఫాస్ 2 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు + 0.5 మి.లీ శాండోవిట్, లీటరు నీటికి వంతున కలిపి చేతిపంపుతో పిచికారి చేయాలి.



పేనుబంక ఆశించిన మొక్క

★ అధికంగా బీటీ రకాలనే సాగు చేసినందున రసంపీల్చే పురుగులు మినహా మిగతా చీడపీడల ఉధృతి తక్కువగానే ఉంది. 10 కిలోల వేపగింజల పొడిని రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు దీని కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే రసంపీల్చే పురుగులు పైరు దరిచేరవు.

దిగుబడి పెంచే చర్యలు

★ పైరు 90-100 రోజుల వయసులో మొక్కల లేత చిగుర్లను తుంచి వెయ్యాలి. దీనివల్ల పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూత, కాత అధికంగా వస్తుంది. చిగుర్లపై పెట్టిన శనగపచ్చ పురుగుల గుడ్లు నశించి పైరుపై పురుగుల ఉధృతి తగ్గుతుంది. పత్తిలో కంచె పంటలు, ఆకర్షక పంటలు, అంతర పంటల సాగుతో పురుగులను చాలా వరకు అరికట్టవచ్చు.

★ చాలా మంది రైతులు ప్రస్తుతం భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వేస్తున్నారు. భాస్వరాన్ని దుక్కిలోనే వేయాలి. పైపాటుగా భాస్వరాన్ని వేస్తే ఎరువు వృథా అవుతుంది. ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను మాత్రమే పైపాటుగా వేయాలి. యూరియాతో కలిసి ఉన్న పొటాష్‌ను కూడా ఎరువులో పోషకాల మోతాదును సరిచూసి పంటకు పైపాటుగా వేయవచ్చు.

– న్యూస్‌టుడే, కుంటాల

◆ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు
◆ సమగ్ర సర్వేలో నమోదు కాని వారికి మొండిచేయి
◆ జిల్లాలో సుమారు 200 మందికి పైగా బాధితులు
◆ నాలుగు నెలలుగా ఈపీడీఎస్ సైట్ మూసివేత

పరేషన్

మొత్తం కార్డులు	సాధారణ కార్డులు	అంత్యోదయ	అన్నపూర్ణ	రేషన్ దుకాణాలు
2,46,136	2,28,573	16,467	1,091	578

న్యూస్‌టుడే, భిక్కనూరు

రేషన్ దరఖాస్తుదారులకు నిరీక్షణ తప్పడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి మూడేళ్లు దాటినప్పటికీ అర్హులకు ఇంకా రేషన్ అందడంలేదు. తెరాస సర్కార్ కొలువుదీరిన మొదటి సంవత్సరంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు నమోదు చేసుకోలేని వారికి ప్రభుత్వ ఉదాసీనత వల్ల అన్యాయం జరుగుతోంది. సర్వే జరిగిన సమయంలో వీరు బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడమే శాపమైంది. తిరిగి స్వదేశానికి వచ్చిన తర్వాత రేషన్‌కార్డుల్లో పేర్లు జత చేసి సరకులు కేటాయించాలంటూ చేసుకున్న దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. ఒక్కో లబ్ధిదారుడు ఐదారునెలల నుంచి మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్నారు. పలువురు ఏడాది క్రితం అర్జీ పెట్టుకున్నవారూ ఉన్నారు. అయితే రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు సంబంధించిన ఈపీడీఎస్ సైట్‌ను మూసివేశారు. దీంతో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పడం కష్టమవుతోందని పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి మండలం నుంచి సుమారు 10 మందికి పైగా ఇలాంటి దరఖాస్తుదారులు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా 2,46,136 రేషన్ కార్డులున్నాయి. వీరికి ప్రతినెలా 578 రేషన్ దుకాణాల ద్వారా 5,431 మెట్రిక్ టన్నుల బియ్యం, 3.24 లక్షల లీటర్ల కిరోసిన్ పంపిణీ చేస్తున్నారు.

వీరే భారమయ్యారా?

ఆహారభద్రత చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ సరకులు కేటాయించాలి. అయితే తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పౌరసరఫరాల శాఖలో ఇతర సరకులకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకున్నా ఒక బియ్యం విషయంలో మాత్రం రాజీపడడం లేదు. ఒక్కో లబ్ధిదారునికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఆ కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలలో చొప్పున బియ్యం ఇస్తున్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా ప్రతినెలకు 5,431 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. మరి అలాంటిది బతుకుదెరువు కోసం పొట్ట చేతపట్టుకొని గల్ఫ్‌కు వెళ్లినవారికి రేషన్ కేటాయించకపోవడం గమనార్హం. అయితే మార్పులు, మార్పులు, కొత్త రేషన్‌కార్డుల నమోదుకు సంబంధించిన ఈపీడీఎస్ సైట్‌ను ఎందుకు మూసివేశారో అధికారులకు కూడా అర్థం కావడం లేదు. తక్కువ మంది దరఖాస్తుదారులే ఉన్నందున వీరి పేర్లను కార్డుల్లో నమోదు చేసినట్లైతే పేదలకు ఆసరగా ఉంటుంది.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి బండ్ల రమేశ్. సదాశివనగర్ నివాసి. సర్వే సమయంలో జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లారు. ఏడాది క్రితం స్వగ్రామానికి వచ్చారు. కుటుంబ సభ్యులతో పాటు తన పేరును రేషన్‌కార్డులో చేర్పించాలంటూ ఐదు నెలల కిత్రం మీ-సేవ కేంద్రంలో దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే ఇప్పటికి దరఖాస్తుకు మోక్షం లభించలేదు. దీంతో ఆయన కార్యాలయాల చుట్టూ తిరగడం నిత్యకృత్యమైంది.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు పాపిగారి స్వామి. ఈయనది భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామం. సమగ్ర సర్వే సమయంలో బతుకుదెరువు కోసం గల్ఫ్‌దేశానికి వెళ్లాడు. దీంతో ఆయన పేరు సర్వేలో నమోదు కాలేదు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత రేషన్‌కార్డులో తనపేరును జతచేయాలని ఈ ఏడాది ఫిబ్రవరి 20న మీ-సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆర్నెళ్లు గడుస్తున్నా దరఖాస్తు గురించి అతీగతీలేకుండా పోయింది. దరఖాస్తుదారుడు చెప్పులరిగేలా తహసీల్దార్ కార్యాలయం, మీ-సేవ కేంద్రం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు ఆకిటి రాంరెడ్డి. భిక్కనూరు మండలం ర్యాగట్లపల్లి నివాసి. సమగ్ర సర్వే సమయంలో జీవనోపాధికి వెళ్లడంతో అందులో పేరు నమోదు కాలేదు. దీంతో స్వగ్రామానికి వచ్చిన తర్వాత 20 నెలల క్రితం మీ-సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కసారి కాదు ఇప్పటి వరకు ఆరు సార్లు దరఖాస్తు పెట్టుకున్నారు. కానీ, ఆయన పేరు మాత్రం అధికారులు జతచేయలేదు. ఇదేమని అడిగితే సమాధానం చెప్పేవారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన సలీం సైకిల్ మరమ్మతులు చేసుకొని జీవిస్తుంటారు. అయితే సర్వే సమయంలో ఆయన గల్ఫ్‌కు వెళ్లడంతో పేరు నమోదు కాలేదు. తర్వాత స్వగ్రామానికి వచ్చి రేషన్‌కార్డులో తన పేరు చేయాలని గత రెండేళ్ల క్రితం దరఖాస్తు పెట్టుకున్నారు. అయినప్పటికీ ఆయన దరఖాస్తును పరిష్కరించేవారు కరవయ్యారు.



సైట్ మూసి ఉంది

ఈపీడీఎస్ సైటు గత కొన్నినెలలుగా మూసి ఉంది. ఇది మన ఒక్క జిల్లా సమస్య కాదు. కమిషనర్ స్థాయిలోనే సైట్‌ను మూసివేశారు. దీంతో కొత్త దరఖాస్తులు తీసుకునే అవకాశం లేదు. ఇంతకుముందు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో కూడా తెలియదు. మా వద్ద అయితే దరఖాస్తులు పెండింగ్‌లో ఏమీ లేవు. తహసీల్దార్లు పంపినవాటిలో దాదాపు అన్నింటిని పూర్తిచేశాం. **- రమేశ్, డీసీఎస్‌వో, కామారెడ్డి**



జిల్లాకు క్షేమంగా చేరుకున్న బాధితులతో బసంత్ రెడ్డి

సౌదీలో జిల్లా వాసులకు విముక్తి

ఎంపీ కవిత చొరవతో క్షేమంగా స్వదేశానికి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: సౌదీలో అక్రమ కేసుల్లో ఇరుకున్న ముగ్గురు జిల్లా వాసులకు విముక్తి కలిగింది. ఎంపీ కవిత చొరవతో జిల్లావాసులు బుధవారం క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్‌కు చెందిన నడ్డి భూమన్న, ఇందల్‌వాయికి చెందిన బలరామ్, ధర్పల్లికి చెందిన బాల్‌రెడ్డిలు సౌదీలో అక్రమ కేసుల్లో ఇరుకున్నారు. గత నాలుగు నెలలుగా వీరు నరకయాతన అనుభవించారు. తమను రక్షించాలంటూ వీరితో పాటు మరో 42 మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు వీడియోలను సామాజిక మాధ్యమాల ద్వారా పంపారు. ఇటీవల 'ఈనాడు'లో ఈ విషయమై కథనం ప్రచురించటం జరిగింది. దీనిపై స్పందించిన ఎంపీ కవిత ముగ్గురు జిల్లా వాసులకు అక్కడి నుంచి విముక్తి కల్పించి స్వదేశానికి రప్పించేలా కృషి చేశారు. ఈ విషయమై గల్ఫ్ వెల్ఫేర్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బసంత్ రెడ్డి పలుమార్లు ఎంపీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. వారిని క్షేమంగా తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేశారు. బుధవారం జిల్లాకు చేరుకున్న వీరిని బసంత్‌రెడ్డి కలిసి యోగక్షేమాలపై ఆరాతీశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

కామారెడ్డి సంయుక్త పాలనాధికారి సత్తయ్య

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లాలో రూర్బన్ పథకానికి ఎంపికైన జుక్కల్ మండలంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సంయుక్త పాలనాధికారి సత్తయ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనహిత సమావేశ మందిరంలో జుక్కల్ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడారు. వివిధ శాఖల ద్వారా మూడేళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు, కేంద్రం రూ.30 కోట్ల నిధులతో కలిపి పథకాన్ని అమలు చేయనుందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.9 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వీటితో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి విడతలో పాఠశాలకు ప్రహరీలు, మార్కెట్‌యార్డు, గోదాములు, పంట ఉత్పత్తులు ఆరబోసేందుకు కల్లాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రయణ ప్రాంగణాల నిర్మాణం చేపడతామన్నారు. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి కావాలన్నారు. 50 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మింపజేసే స్వచ్ఛ దూతలకు రూ.2 వేల పురస్కారం ఇస్తామన్నారు. బృందాలుగా ఏర్పడి మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి, డీపీవో రాములు, బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, ఉద్యానాధికారి శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త పాలనాధికారి సత్తయ్య, డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి,